Bhavani Publication Trust https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

కావలెను

ప్రజాతీర్పు The people's Verdict తెలుగు జాతీయ దినపత్రిక

The Largest Circulated Telugu Fortnightly

సామాజిక, రాజకీయాలపై అవగాహన ఉన్న ఉత్సహావంతులైన యువకులు జర్నలిస్టులుగా ఎదిగే గొప్ప సదావకాశం..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గుర్తింపు పొందిన ప్రజాతీర్పు దినపత్రికలో తెలంగాణలోని అన్ని జిల్లాల్లో పని చేయడానికి స్టాఫ్ రిపోర్టర్లు, కంట్రిబ్యూటర్లు, అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్లు, సర్క్యులేషన్ ఇన్‌చార్జిలు కావలెను

వెంటనే కావలెను • బ్యూరో ఇన్‌చార్జిలు • స్టాఫ్ రిపోర్టర్లు ఆర్‌సి ఇన్‌చార్జిలు • మండల రిపోర్టర్లు

అనుభవం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును

ఆసక్తి ఉన్న వారు మీ పూర్తి బయోడేటా ఈ వాట్సాప్ నంబర్‌కు పంపగలరు

8309979541, 9885353018, 9494659622

సంపుటి : 26 | సంచిక : 250 | హైదరాబాద్ | శుక్రవారం 24 జూలై 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

# సీఎంకు కేటీఆర్ లీగల్ నోటీసులు

## 48 గంటల్లో రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి

నా ప్రతిష్ఠ దెబ్బతీసేలా వ్యాఖ్యలు

గ్లోబరీనా టెక్నాలజీస్‌తో నాకు సంబంధం లేదు.. ఆధారాల్లేకుండా తప్పుడు ప్రచారం

సీబీఐ విచారణకు నేను సిద్ధం.. రేవంత్‌రెడ్డి సిద్ధమా?

అవసరమైతే లై డిటెక్టర్ టెస్ట్‌కూ సిద్ధమే: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్/మహబూబాబాద్, జూలై 23: గ్లోబరీనా టెక్నాలజీస్ సంస్థ వ్యవహారంలో తనపై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన అసత్య ఆరోపణలను ఉపసంహరించుకుని, 48 గంటల్లో భేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం రేవంత్‌రెడ్డికి లీగల్ నోటీసులు జారీ చేశారు. గ్లోబరీనా టెక్నాలజీస్ సంస్థతో తనకు ఎలాంటి ఆర్థిక సంబంధాలు, యాజమాన్య హక్కులు లేదా ఇతర అనుబంధాలు లేవని కేటీఆర్ స్పష్టంచేశారు. ఎలాంటి ఆధారాలు లేకుండానే తనపై తప్పుడు ఆరోపణలు చేస్తూ సీఎం రేవంత్‌రెడ్డి మీడియా వేదికగా అసత్య ప్రచారం చేశారని ఆరోపించారు. గ్లోబరినా సంస్థ తన బినామీ కంపెనీ అని, ఆ సంస్థకు సీబీఎస్‌ఈ కాంట్రాక్టులు ఇప్పించానని చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అవాస్తవమని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు తన వ్యక్తిగత, రాజకీయ ప్రతిష్టను దెబ్బతీసే ఉద్దేశంతోనే చేసినవని విమర్శించారు. అత్యున్నత రాజ్యాంగ పదవిలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి నిరాధార ఆరోపణలు చేయడం బాధ్యాతా రాహిత్యమని మండిపడ్డారు. రాజకీయ ప్రయోజనాల కోసం తన పరువుకు భంగం కలిగించేలా తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేయడం సరికాదని హితవు పలికారు. ముఖ్యమంత్రి చేసే అసభ్యకరమైన, నిరాధారమైన ఆరోపణలకు తాను చాలా సందర్భాల్లో స్పందించలేదని, అవి అంతగా విలువలేనివని భావించానని

- మిగతా 2వ పేజీలో





రాజకీయ మనుగడ కోసమే

## అరాచకాలు

దేశ వ్యతిరేక శక్తులతో కలిసి కాంగ్రెస్, లెఫ్ట్ కుట్రలు

ప్రతిపక్షాలపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ధ్వజం

న్యూఢిల్లీ: దేశంలో ఇటీవల జరిగిన ప్రవేశపరీక్షల పత్రాల లీకేజీలను అడ్డుపెట్టుకొని కాంగ్రెస్, వామపక్ష పార?టలు రాజకీయ మనుగడ కోసం అరాచకాలకు పాల్పడుతున్నాయని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. విద్యార్థులను కవచంగా వాడుకుంటూ దేశ వ్యతిరేక శక్తులు, తుక్డే గ్యాంగులతో కలిసి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నాయని ఆరోపించారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ షహీన్‌బాగ్ తరహాలో దేశంలో అలజడి సృష్టించేందుకు కొందరు

- మిగతా 2వ పేజీలో



# కాంగ్రెస్ ఓట్లే లక్ష్యం

## సర్ పేరుతో కేంద్రంలోని బీజేపీ సర్కార్ కుట్ర: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

- గ్రామాల్లో దళితులు, గిరిజనుల ఓట్లు తొలగించేందుకు ప్రయత్నం
- ఓటు పోతే సంక్షేమ పథకాలకూ ఇబ్బందులు
- ఎస్ఐఆర్‌కు ఆద్యుడు కేసీఆరే.. మీడియాతో సీఎం చిట్‌చాట్
- జన్వాడ ఫామ్‌హౌస్ ఏ రాజుది?
- ఏ రాజుకు గ్లోబరీనా సంస్థతో సంబంధం?
- నీట్ పేపర్ లీకేజీకి స్ఫూర్తి 'కో ఎంప్ట్'గా పేరు మార్చుకున్న నాటి గ్లోబరీనా సంస్థ
- ఆ సంస్థతో సంబంధం లేకపోతే.. కేటీఆర్ పోలీసులకు ఫిర్యాదు చేస్తే విచారణ జరిపిస్తా

హైదరాబాద్: ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్--సర్) పేరుతో కాంగ్రెస్ ఓటు బ్యాంక్‌ను లక్ష్యంగా చేసుకుని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్ర చేసిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. 'సర్' పేరుకే ప్రక్షాళన అని, కాంగ్రెస్ ఓట్ల తొలగింపే టార్గెట్ అని ధ్వజమెత్తారు. గ్రామీణ ప్రాంతాల్లో ముఖ్యంగా దళితులు, గిరిజనుల ఓట్లను తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓటు కోల్పోతే సంక్షేమ పథకాల లబ్ధి పొందడంలో కూడా ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని అన్నారు. గతంలో కేసీఆర్ హయాంలో జీహెచ్ఎంసీ కమిషనర్ సోమేశ్‌కుమార్ నగరంలో లక్షల ఓట్లు తొలగించారని, ఎన్నికల కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేయడంతో ఆయనను సంక్షేమ శాఖకు బదిలీ చేశారని విమర్శించారు. ఇప్పుడు చేస్తున్న ఎస్ఐఆర్‌కు ఆద్యుడు కేసీఆర్ అని వ్యాఖ్యానించారు. గురువారం శాసనసభ ఆవరణలో జరుగుతున్న మరమ్మతు పనులను సీఎం పరిశీలించారు. అనంతరం అసెంబ్లీ మీడి యా అడ్వైజరీ కమిటీ కార్యాలయంలో విలేకరులతో చిట్‌చాట్ చేశారు.

### ముందు ఓట్ల తొలగింపు.. తర్వాత సంక్షేమ పథకాలు

'పేదోడి ఓటు చాలా విలువైంది. ఓటు పోతే వారి జీవితం పోతుంది. అందుకే 3వ తేదీ వరకు మా నేతలకు హైదరాబాద్ రావొద్దని

- మిగతా 2వ పేజీలో



## నీట్ లీక్ విచారణకు ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు

నిందితులను కఠినంగా శిక్షిస్తాం

యువత భవిష్యత్తే మాకు ముఖ్యం

హాని తలపెట్టేవారిని వదిలిపెట్టబోం

'ఎక్స్'లో ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, జూలై 23: నీట్ పేపర్ లీక్ కేసుల్లో దోషులను త్వరితగతిన శిక్షించేందుకు ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. 'మన యువ త భవిష్యతే మాకు ముఖ్యమని, హాని తలపెట్టేవారిని వదిలిపెట్టబోం' అని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు గురువారం ఉదయం 'ఎక్స్'లో ప్రధాని మోదీ కీలక ప్రకటన చేశారు. యువత భవిష్యత్తుతో ఆడుకునే ఎవ్వరినైనా ఉపేక్షించేది లేదని తన ప్రకటనతో ప్రధాని మోదీ, లీకేజీ మాఫియాకు గట్టి హెచ్చరిక జారీ చేశారు. నీట్ పేపర్ లీక్‌ల ఘటనలో కేంద్ర విద్యాశాఖ మంత్రి

- మిగతా 2వ పేజీలో



## ఆకాశంలో పైలట్లకు అస్వస్థత

హైదరాబాద్-లండన్ బ్రిటిష్ ఎయిర్‌వేస్ విమానంలో ఘటన

ప్రధాన పైలట్‌కు ఆక్సిజన్ అందని వైనం.. ఫుడ్ పాయిజన్‌గా అనుమానం

శంషాబాద్: శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఈ నెల 20న లండన్‌కు బయలుదేరిన ఓ బ్రిటిష్ ఎయిర్‌వేస్ విమానంలో ముగ్గురు పైలట్లు అనుమానిత ఫుడ్ పాయిజన్ కారణంగా తీవ్ర అస్వస్థతకు గురైన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సుమారు 30 వేల అడుగుల ఎత్తులో ప్రయాణిస్తుండగా ప్రధాన పైలట్ తీవ్ర

- మిగతా 2వ పేజీలో



## యువత భవిష్యత్తును నాశనం చేసిందే మీరు

బాధ్యులందరినీ ప్రభుత్వమే వెనకేసుకొచ్చింది

మంత్రి ధర్మేంద్రను బర్తరఫ్ చేయాలి

విద్యార్థులకు క్షమాపణ చెప్పాలి

ప్రధాని ప్రకటనపై ఎక్స్‌లో రాహుల్ డిమాండ్

న్యూఢిల్లీ, జూలై 23: 'యువత భవిష్యత్తును నాశనం చేసిందే మీరు. వారి భవిష్యత్‌కు అతిపెద్ద ముప్పు కూడా మీరే..అత్యధికంగా నష్టం కలిగించింది మీరే..' అని ప్రధాని మోదీపై ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. ఈ ప్రకటనతో సమస్య పరిష్కారం కాదని మోదీ ప్రకటనను ఆయన ఖండించారు. బాధ్యులందరినీ ప్రభుత్వమే వెనకేసుకొచ్చిందని ఆరోపించారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్రను బర్తరఫ్ చేయాలని, విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న నీట్ ఆందోళనల

- మిగతా 2వ పేజీలో



## అవే డిమాండ్లు.. అదే ప్రతిష్టంభన

నాలుగు రోజులుగా ఉభయసభల్లో ఒకే తంతు పునరావృతం

పార్లమెంట్‌లో షరతులు లేని చర్చకు సిద్ధమన్న కేంద్రం

ప్రధాన్ రాజీనామా తర్వాతే చర్చలకు రెడీ అన్న విపక్షాలు

పార్లమెంట్ వెలుపల పోటాపోటీ నిరసనలకు దిగిన అధికార, విపక్ష ఎంపీలు

2లో




2లో

## మంత్రికి తెలియకుండానే విజిలెన్స్ విచారణ?

ధాన్యం టెండర్ల రద్దుపై విచారణకు సీఎం ఆదేశం

మీడియాలో వచ్చేవరకు మంత్రి ఉత్తమ్‌కు తెలియదనే చర్చ

పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులపై మంత్రి ఫైర్

తన శాఖ వ్యవహారాలు పత్రికల్లో చూసి తెలుసుకోవాల్సి వస్తోందంటూ సన్నిహితుల వద్ద ఆవేదన

# రాజకీయ మనుగడ కోసమే అరాచకాలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు.

### నీట్ లీకేజీపై తక్షణ చర్యలు తీసుకున్నాం...

నీట్ ప్రశ్నపత్రం లీకేజీ కేసులో 17మందిని సీబీఐ అరెస్టు చేసిందని కిషన్ రెడ్డి వెల్లడించారు. పబ్లిక్ ఎగ్జామినేషన్ చట్టం ద్వారా దోషులకు కఠిన శిక్షలు పడేలా ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ద్వారా విచారణ జరిపిస్తామని ప్రధాని హామీ ఇచ్చారన్నారు. రెండోసారి పకడ్బందీగా పరీక్ష నిర్వహించామని.. విద్యార్థులంతా సంతోషంగా ఉన్నారని కిషన్‌రెడ్డి చెప్పారు. ప్రతిపక్షాలు పార్లమెంటులో ప్రజాస్వామ్యబద్ధంగా చర్చకు రావాలని కిషన్‌రెడ్డి సవాల్ విసిరారు.

### టెన్త్ పేపర్ లీకైనప్పుడు రేవంత్ రాజీనామా చేయలేదేం?

గతంలో కాంగ్రెస్ హయాంలో ఎన్నో ప్రశ్నపత్రాల లీకేజీలు జరిగినా ఏనాడూ బాధ్యత వహించని నేతలు, ఇప్పుడు బీజేపీ ప్రభుత్వ రాజీనామాను డిమాండ్ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డిలకు రాజీనామాలు అడిగే నైతిక హక్కు లేదని మండిపడ్డారు. 2025లో టెన్త్ పేపర్ లీక్ అయినప్పుడు విద్యాశాఖ మంత్రిగా ఉన్న రేవంత్‌రెడ్డి ఎందుకు రాజీనామా చేయలేదని ప్రశ్నించారు. 2026లో జగిత్యాలలోని జయశంకర్ వ్యవసాయ వర్సిటీలో బీఎస్సీ పేపర్ లీక్ అయినప్పుడు కాంగ్రెస్ మంత్రులతో రాజీనామా చేయించారా అని నిలదీశారు. దీనిపై సమాధానం చెప్పాకే రేవంత్‌రెడ్డి నీట్ వ్యవహారంపై మాట్లాడాలని డిమాండ్ చేశారు.

# ఆకాశంలో పైలట్లకు అస్వస్థత

(మొదటి పేజీ తరువాయి)

అస్వస్థతకు గురయ్యాడని.. ఓ దశలో అతనికి ఆక్సిజన్ అందించాల్సిన పరిస్థితి ఏర్పడిందని కూడా అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఈ కథనాల ప్రకారం.. 19న రాత్రి శంషాబాద్‌లో విమానం లేఓవర్ ఉండటంతో పైలట్లు విశ్రాంతి తీసుకొని 20న ఉదయం వారు బస చేసిన హోటల్‌లోని క్లబ్ లాంజ్‌లో అల్పాహారం చేశారు. అనంతరం ఓ బయటి కంపెనీ హోటల్‌కు సరఫరా చేసిన వాటర్ బాటిళ్లలోని నీటిని తాగారు. అనంతరం ప్రయాణికులను ఎక్కించుకొని శంషాబాద్ నుంచి టేకాఫ్ అయ్యాక అస్వస్థతకు గురయ్యారు. ప్రధాన పైలట్ విమానం నడపలేని స్థితికి చేరుకోవడంతో మిగిలిన ఇద్దరు పైలట్లు అస్వస్థతతో బాధపడుతున్నప్పటికీ విమానాన్ని క్షేమంగా లండన్‌లోని హీత్రూ విమానాశ్రయానికి చేర్చారు. కాగా, ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు బ్రిటిష్ ఎయిర్‌వేస్ పేర్కొంది.

# మంత్రికి తెలియకుండానే విజిలెన్స్ విచారణ?

- ధాన్యం టెండర్ల రద్దుపై విచారణకు సీఎం ఆదేశం
- పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులపై మంత్రి ఫైర్

హైదరాబాద్: పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి తెలియకుండానే ఆ శాఖలో జరిగిన సన్న ధాన్యం టెండర్ల రద్దు వ్యవహారంపై విజిలెన్స్ విచారణ సాగడం చర్చనీయాంశమైంది. ఈ వ్యవహారం వెనుక సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నట్టుగా మంత్రి భావిస్తున్నారని తెలిసింది. మిగిలిపోయిన సన్న ధాన్యాన్ని గ్లోబల్ టెండర్ల ద్వారా విక్రయించాలని భావించి టెండర్లను పిలిస్తే, బిడ్డర్లు తక్కువ ధరను కోట్ చేయడంతో మంత్రి ఆదేశాలతో ఆ టెండర్లు రద్దయ్యాయి. అయితే రద్దయిన ఈ టెండర్లకు సంబంధించి మంత్రికి తెలియకుండా సీఎం రేవంత్‌రెడ్డి విజిలెన్స్ విచారణకు ఆదేశించినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. సంబంధిత శాఖ అధికారులు సైతం విషయం మంత్రికి తెలియజేయలేదని అంటున్నారు. విజిలెన్స్ విచారణ సంగతి పత్రికల్లో వచ్చేంత వరకు మంత్రికి కనీసం సమాచారం లేదని తెలుస్తోంది. దీనిపై తీవ్ర అసంతృప్తికి గురైన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి.. శాఖ ఉన్నతాధికారులపై తీవ్రంగా మండిపడినట్లు తెలిసింది. తనకు శాఖకు సంబంధించిన అంశాలు పత్రికల్లో చూసి తెలుసుకోవాల్సి వస్తోందంటూ సన్నిహితుల వద్ద ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం.

### మంత్రిని సంప్రదించకుండానే..?

గత ఖరీఫ్ సీజన్‌లో సేకరించిన ధాన్యంలో కేంద్రం సెంట్రల్ పూల్ కింద తీసుకున్నది, రాష్ట్ర అవసరాలకు ఉంచుకున్నది పోగా.. సుమారు 12 లక్షల టన్నుల సన్న ధాన్యం మిగిలిపోయింది. ఈ ధాన్యాన్ని గ్లోబల్ టెండర్ల ద్వారా వేలం వేయాలని నిర్ణయించిన మంత్రి.. పౌరసరఫరాల సంస్థ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేశారు. తొలుత 5 లక్షల టన్నుల ధాన్యాన్ని 11 లాట్లుగా విభజించి టెండర్లను ఆహ్వా?వనించారు. ఇందులో కనీస ధరను టన్నుకు రూ. 34,050గా నిర్ణయించినప్పటికీ, బిడ్డర్లు రూ.25 వేల నుంచి రూ.27 వేల మధ్య మాత్రమే కోట్ చేశారు. దాంతో మంత్రి ఆదేశాల మేరకు ఆ టెండర్లను అధికారులు రద్దు చేశారు. ఈ నేపథ్యంలో బిడ్డర్లు తక్కువ ధరలకు ఎందుకు కోట్ చేశారనే అనుమానంతో ముఖ్యమంత్రి విజిలెన్స్ విచారణకు ఆదేశించినట్లు తెలిసింది. అయితే ఈ నిర్ణయం తీసుకునే ముందు సంబంధిత శాఖ మంత్రి అయిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని సంప్రదించలేదని సమాచారం. కాగా పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులు కూడా మంత్రికి ఈ విషయం తెలియజేయకుండా ఏకంగా మిల్లుల్లో విచారణ చేపట్టారు. మీడియాలో వచ్చిన సమాచారంతో విషయం తెలుసుకున్న మంత్రి ఉత్తమ్..'నా శాఖలో నాకు తెలియకుండా విజిలెన్స్ విచారణ ఎలా వేస్తారు..? ఎవరి ఆదేశాలతో ఈ నిర్ణయం తీసుకున్నారు..?' అంటూ గురువారం అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది.

### సీఎంవో నుంచే నిర్ణయాలా..?

పౌరసరఫరాల శాఖకు సంబంధించిన కీలక నిర్ణయం నేరుగా సీఎంవో ఆదేశాలతోనే అమలవుతుండడం, ఆ శాఖ మంత్రికి సమాచారం ఇవ్వకపోవడం అధికార వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. సీఎంవో నుంచి వచ్చిన సూచనల మేరకు ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకు విజిలెన్స్ విచారణ, మిల్లుల్లో దాడులు చేపట్టినట్టు ప్రచారం జరుగుతోంది. కాగా ఆ మరుసటి రోజే మిల్లులకు ఇచ్చిన రూ.52 కోట్ల ధాన్యం మాయమైందనే విషయాన్ని కూడా మంత్రికి తెలియజేయకుండానే లీక్ చేసినట్లు తెలిసింది. మిల్లుల నుంచి సీఎంఆర్ పూర్తిగా సేకరించకుండానే ధాన్యం మాయమైందనే నిర్ణయానికి వచ్చిన అధికారులు.. ఆ విషయాన్ని లీక్ చేయడంపై కూడా మంత్రి ఆగ్రహంతో ఉన్నట్లు సమాచారం. నిర్ణయాలు ముందుగా మీడియాకు లీక్ చేసి, అనంతరం శాఖను ఇరకాటంలో పెట్టేలా పరిస్థితి నెలకొంటోందని ఆయన భావిస్తున్నట్లు తెలుస్తోంది. విజిలెన్స్ విచారణ, దాడుల పేరుతో తన ప్రతిష్టను దెబ్బతీయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయనే అనుమానాన్ని కూడా ఆయన తన సన్నిహితుల వద్ద వ్యక్తం చేసినట్లు సమాచారం.

# యువత భవిష్యత్తును నాశనం చేసిందే మీరు

(మొదటి పేజీ తరువాయి)

నేపథ్యంలో ప్రధాని మోదీ చేసిన ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ప్రకటనపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆగ్రహించారు. 'యువత భవిష్యత్తును నాశనం చేసిందే మీరు'.. అంటూ లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రధాని మోదీపై తీవ్రంగా మండిపడ్డారు. ప్రధాని సోషల్ మీడియా వేదికగా చేసిన ప్రకటనను ఆయన ఖండించారు. ప్రధాని మోదీ ప్రకటన వెలువడిన వెంటనే రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా రాహుల్‌గాంధీ తీవ్రంగా స్పందించారు. ప్రభుత్వం విద్యార్థుల ప్రయోజనాలను కాపాడుతోందన్న ప్రధాని మాటలను ఆయన పూర్తిగా తిరస్కరించారు. 'మన దేశ యువత భవిష్యత్తుకు అతిపెద్ద ద్రోహం చేసి, దానిని నాశనం చేసింది మీరే. అలాగే ప్రోత్సహించారు.- అంతేకాక, దానికి బాధ్యులైన ప్రతి ఒక్కరినీ మీరు కాపాడారు' అని రాహుల్ గాంధీ ఆరోపించారు. దేశ విద్యావ్యవస్థను పూర్తిగా దిగజారిపోయేలా, కొద్దిమంది చేతుల్లో బందీ అయ్యేలా ప్రభుత్వం వ్యవహరించిందని, బాధ్యులందరినీ ఈ ప్రభుత్వమే వెనకేసుకొచ్చిందని ఆయన విమర్శించారు.



# సీఎంకు కేటీఆర్ లీగల్ నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నారు. తన మౌనాన్ని బలహీనతగా లేదా ఆరోపణలను అంగీకరించినట్లుగా భావించవద్దని స్పష్టం చేశారు. బురద రాజకీయాల్లో దిగడానికి తనకు ఆసక్తి లేదని స్పష్టం చేశారు. 48 గంటల్లోగా భేషరతుగా బహిరంగ క్షమాపణలు చెప్పి ఆరోపణలను ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో సివిల్, క్రిమినల్ చర్యలతోపాటు పరువు నష్టం దాఖలు చేస్తామని హెచ్చరించారు. గురువారం ఉదయం హన్మకొండలో పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'గిఫ్ట్ ఏ స్మైల్' కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొని మహిళలకు కుట్టు మిషన్లు అందజేశారు. అనంతరం మీడియాతో చిట్‌చాట్‌లో కేటీఆర్ మాట్లాడారు. గ్లోబరినా సంస్థతో తనకు ఎలాంటి సంబంధం లేదని కేటీఆర్ స్పష్టం చేశారు. ఆ సంస్థ నిజంగానే తన బినామీ సంస్థ అయితే, అదే సంస్థతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ఒప్పందాలు చేసుకుందని ప్రశ్నించారు. ప్రభుత్వం ఒకవైపు ఆ సంస్థతో ఒప్పందాలు చేసుకుని, మరోవైపు అది తన బినామీ సంస్థ అని ఆరోపించడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన ముఖ్యమంత్రి ఒక్కసారి కూడా ప్రధాని నరేంద్ర మోదీ పేరును ప్రస్తావించలేదని విమర్శించారు. రాజ్‌భవన్ ముందు ధర్నా చేయాల్సింది పోయి కొడంగల్‌లో ధర్నా చేయడం రాజకీయ నాటకమేనని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పగలు కాంగ్రెస్‌తో, రాత్రి బీజేపీతో ఉంటారని ఆరోపించారు. కాంగ్రెస్‌కు ఒక మూట, బీజేపీకి రెండు మూటలు పంపుతున్నది రేవంత్‌రెడ్డి పాలన అని మండిపడ్డారు. తాను సీఐడీ విచారణకు సిద్ధమని, అలాగే రేవంత్‌రెడ్డి కుటుంబ అవినీతి ఆరోపణలపై సిట్ లేదా సీఐడీ విచారణకు ముఖ్యమంత్రి సిద్ధమేనా అని ప్రశ్నించారు. అవసరమైతే లై డిటెక్టర్ పరీక్షకు కూడా తాను సిద్ధమేనని, ముఖ్యమంత్రి కూడా అందుకు రావాలని సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి మోదీ పేరును ప్రస్తావించడానికి కూడా భయపడుతున్నారని కేటీఆర్ ఆరోపించారు. పాత కేసుల భయం, అమృత్ పథకం తదితర కాంట్రాక్టుల ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వంతో రాజీ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు.

# కాంగ్రెస్ ఓట్లే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

చెప్పా. సర్ ప్రక్రియ ఇప్పటివరకు 70 శాతం పూర్తయ్యింది. ఇంకా 30 శాతం ఉంది.. ఇదే కీలకం. ఎస్ఐఆర్ ప్రక్రియలో బూత్ స్థాయి ఏజెంట్లు (బీఎల్ఏలు) అత్యంత కీలక పాత్ర పోషించాలి. గ్రామీణ ప్రాంతాల్లో ముస్లింలు, దళితులు, గిరిజనుల ఓట్లు పెద్దఎత్తున తొలగిపోయే ప్రమాదం ఉంది. కూలీ పనులకు వెళ్లేవారు, పనుల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లే పేదలంతా దళిత, గిరిజన, వెనుకబడిన వర్గాల వాళ్లే. బీఎల్ఓలు వచ్చినప్పుడు వాళ్లు ఇంట్లో లేకపోతే ఆ ఓట్లు పోయినట్టే. కాంగ్రెస్‌కు ఓటు బ్యాంకుగా ఉన్న ఈ వర్గాల ఓట్లను తొలగించడం ద్వారా పార్టీని బలహీనపరచాలని కుట్ర జరుగుతోంది. ఓటు లేకపోతే ప్రజాస్వామ్య హక్కులు పోవడంతో పాటు సంక్షేమ పథకాల అమలులో కూడా ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది..' అని ముఖ్యమంత్రి చెప్పారు.

### నాకు రెండు ఓట్లు లేవు..

'కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ పరస్పరం సహకరించుకుంటున్నాయి. నీట్ పేపర్ లీకేజీ నుంచి ఎస్ఐఆర్ వరకు రెండు పార్టీల వైఖరి అనుమానాలకు తావిస్తోంది. వాస్తవాలు త్వరలోనే బయటపడతాయి. చట్టానికి ఎవరూ అతీతులు కారు. నాకు రెండు ఓట్లు ఉంటే బీఆర్ఎస్ నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేయాలి. విచారణ చేసి తప్పు అయితే లోపల వేస్తారు. నేను స్వయంగా ఎన్నికల కమిషన్‌కు దరఖాస్తు పెట్టుకుని ఓటు కొడంగల్‌కు మార్చుకున్నా.

### కాళేశ్వరం కేసులో సీబీఐ తన పని చేసుకుంటుంది..

కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అక్రమాలపై సీబీఐ దర్యాప్తు కొనసాగిస్తుంది. ఎన్డీఎస్ఏ, పీసీ ఘోష్ కమిటీ నివేదికల ఆధారంగానే సీబీఐకి దర్యాప్తుకు అప్పగించాం. తప్పు చేసి ఉంటే తప్పించుకోలేరు. మేడిగడ్డ బరాజ్ గేట్లు తెరిచినా, పంప్‌హౌస్‌లు నడిచేపక్షంలో అవెందుకు కట్టారో చెప్పకుండా హరీశ్‌రావు చావు తెలివితేటలు ప్రదర్శిస్తున్నారు. మేడిగడ్డ, కన్నెపల్లి పంప్‌హౌస్, బరాజ్‌ల నిర్మాణం, గేట్ల నిర్వహణపై నిపుణుల నివేదికలు స్పష్టంగా ఉన్నాయి. ఆ అంశాలపై బీఆర్ఎస్ నాయకులు మాట్లాడకుండా కన్నెపల్లి నుంచి నీటిని తరలించాలని కొత్త రాగం అందుకున్నారు. మేడిగడ్డ బరాజ్‌లో 5 టీఎంసీల నీళ్లు ఉన్నప్పుడే కన్నెపల్లి పంప్‌హౌస్ నుంచి నీటిని తరలించే అవకాశం ఉంది. అదే పద్ధతి అన్నారం, సుందిళ్లలో కూడా ఉంది. ఇవన్నీ జరగాలంటే మూడు బరాజ్‌ల గేట్లు మూయాలి. అవి మూస్తే బరాజ్ కూలుతుందని ఎన్‌డీఎస్ఏ స్పష్టం చేసింది. దేవాదుల ప్రాజెక్టులో అన్ని పంపులు పనిచేస్తున్నాయి..' అని రేవంత్ వివరించారు.

### జన్వాడ ఫామ్‌హౌస్ ఎవరిది?

'ఇంటర్మీడియెట్ పరీక్షల వ్యవహారంలో 25 మంది విద్యార్థుల మరణాలకు కారణమైందని ఆరోపణలు ఎదుర్కొన్న గ్లోబ్ అరెనా సంస్థ పేరు మార్చుకుని ప్రస్తుతం 'కో ఎంప్ట్' గా చలామణి అవుతోంది. నీట్ పేపర్ లీకేజీకి స్ఫూర్తి నాటి గ్లోబ్ అరెనా సంస్థ చేసిన ఇంటర్ లీకేజీనే. జన్వాడ ఫామ్‌హౌస్ ఏ రాజు నుంచి వచ్చిందో...ఆ ఫామ్‌హౌస్‌కు, గ్లోబ్ అరెనా సంస్థ 'రాజు'కు ఉన్న సంబంధమేంటో కేటీఆర్ చెప్పాలి. గ్లోబ్ అరెనా సంస్థ తనది కాదని కేటీఆర్ చెప్పే పక్షంలో పోలీసులకు ఫిర్యాదు చేయాలి. వెంటనే పూర్తి స్థాయి విచారణ జరిపిస్తాం. ఇప్పటికే విజిలెన్స్ ద్వారా గ్లోబ్ అరెనా ఇంటర్ లీకేజీపై విచారణ జరుగుతోంది. కేటీఆర్ ఫిర్యాదు చేస్తే సీసీఎస్ పోలీసులు రంగంలోకి దిగుతారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడిన వారి విషయంలో ప్రభుత్వం రాజీ పడదు. బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు తప్పవు. జైలుకు వెళ్తే సానుభూతి వచ్చి సీఎంలు అయ్యే పక్షంలో, ఎప్పుడో జైల్లో ఉన్న చార్లెస్ శోభరాజ్, బిల్లా రంగాలు కూడా పీఎంలు అయ్యేవాళ్లు..' అని సీఎం వ్యాఖ్యానించారు.

### 'ఇందిరమ్మ' అదనపు ఖర్చు లబ్ధిదారులదే

'పేదల ఇళ్లకు రూ.5 లక్షలు ప్రభుత్వం ఖర్చు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టింది. అందుకు అనుగుణంగానే భూమి ఉన్నవారు నిర్మించుకునే ఇళ్లకు ప్రభుత్వం రూ.5 లక్షలు ఇస్తుంది. హైదరాబాద్‌లో ఇచ్చే లక్ష ఇళ్లకు కూడా ప్రభుత్వం రూ.5 లక్షలు ఇస్తుంది. అదనపు ఖర్చు లబ్ధిదారులే చెల్లించాల్సి ఉంటుంది. హైడ్రా వ్యవస్థ సమర్థవంతంగా పనిచేస్తోంది. చెరువులను పునరుద్ధరించి ప్రభుత్వ భూములను కాపాడుతోంది. ఉద్యోగాల భర్తీలో మా ప్రభుత్వం రికార్డు సృష్టించింది. 55 రోజుల్లో 11 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశాం. అసెంబ్లీలో ప్రశ్న అడిగితే నియామకాల జాబితాను పేర్లతో సహా వెల్లడించడానికి సిద్ధం. నోటిఫికేషన్ ఇవ్వడం, ప్రశ్నపత్రం అమ్ముకోవడం వారి విధానమైతే, నోటిఫికేషన్లు ఇచ్చి నియామక పత్రాలు ఇవ్వడం మా విధానం. టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేయలేకపోయామని కేటీఆర్ ఒప్పుకున్నాడు. మేము ప్రక్షాళన చేయడమే కాకుండా పదేళ్ల తర్వాత గ్రూప్ --1 పరీక్షలు నిర్వహించాం..' అని ముఖ్యమంత్రి అన్నారు.



# అవే డిమాండ్లు.. అదే ప్రతిష్టంభన

## నాలుగు రోజులుగా ఉభయసభల్లో ఒకే తంతు పునరావృతం

- పార్లమెంట్‌లో షరతులు లేని చర్చకు సిద్ధమన్న కేంద్రం
- ప్రధాన్ రాజీనామా తర్వాతే చర్చలకు రెడీ అన్న విపక్షాలు
- పార్లమెంట్ వెలుపల పోటాపోటీ నిరసనలకు దిగిన అధికార, విపక్ష ఎంపీలు

న్యూఢిల్లీ: గత నాలుగు రోజులుగా పార్లమెంట్‌లో అవే నినాదాలు, ప్రభుత్వ వైఖరి పదేపదే పునరావృతమవుతున్నాయి. ప్రతిష్టాత్మక పరీక్షల ప్రశ్నపత్రాల లీకేజీ ఉదంతంపై ప్రభుత్వం జవాబుదారీ వహించాలని విపక్షపార్టీల ఎంపీలు పార్లమెంట్‌లో గురువారమూ నినదించారు. ఎలాంటి షరతులు లేకుండా చర్చకు సిద్ధమని ప్రభుత్వం స్పష్టంచేసింది. విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశాకే చర్చలకు సుముఖత వ్యక్తంచేస్తామని విపక్ష ఎంపీలు భీష్మ?మంచుకుని కూర్చున్నారు. దీంతో లోక్‌సభ, రాజ్యసభల్లో నాలుగో రోజూ ప్రతిష్టంభన రాజ్యమేలింది. విపక్షాల ఆందోళనల నడుమ ఇరుసభలూ శుక్రవారానికి వాయిదా పడ్డాయి.

### ఉదయం నుంచి అదే తంతు...

ఉభయసభల్లోనూ గురువారం సైతం నీట్ లీకేజీ, విద్యార్థులను కర్కశంగా పోలీసులు చితకబాదడంపై విపక్ష పార్టీల ఎంపీలు ఆందోళనకు దిగారు. గురువారం ఉదయం 11 గంటలకు సభా కార్యక్రమాలు ఆరంభమైన వెంటనే ప్లకార్డులు ప్రదర్శిస్తూ, నినాదాలు చేస్తూ కార్యక్రమాలను అడ్డుకున్నారు. దీంతో రాజ్యసభలో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు స్పందించారు. ఎంత కాలమైనా చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఈ వివాదం తర్వాత తీసుకున్న చర్యలు, విద్యార్థుల భవిష్యత్తును కాపాడేందుకు తీసుకున్న చర్యలపై చర్చకు అనుమతించాలని ఆయన ప్రతిపక్షాలకు విజ్ఞప్తి చేశారు. 'మేము నిన్న విజ్ఞప్తి చేశాము. ఈ రోజు మీ ద్వారా సభకు మళ్ళీ విజ్ఞప్తి చేయాలనుకుంటున్నాను. మేము కాంగ్రెస్ పార్టీ నాయకులతో, ఇతర ప్రతిపక్ష సభ్యులతో వ్యక్తిగతంగా మాట్లాడాం. మమ్మల్ని వ్యక్తిగతంగా కలిసి మీ సూచనలు పంచుకోవాలని వారిని ఆహ్వానించాం. దయచేసి చర్చను ఎప్పుడు ప్రారంభించాలో నిర్ణయించాలని మేము ప్రతిపక్షాన్ని చేతులు జోడించి అభ్యర్థి?థస్తున్నాం. అలాకాకుండా షరతులు విధిస్తూ, సాకులు చెబుతూ ఉండే విపక్షం చర్చను తప్పించుకోవాలని చూస్తోందని అందరూ అర్థం చేసుకుంటారు. లీకేజీ అంశాన్ని రాజకీయం చేయొద్దు"అని కోరారు.

### రాజీనామా తర్వాతే చర్చ: ఖర్గే

రిజిజు ప్రకటనపై రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే మాట్లాడారు. నీట్ పేపర్ లీక్‌పై 267వ నిబంధన కింద చర్చ కోరామని, ప్రభుత్వం అందుకు అంగీకరించలేదన్నారు. ప్రధాన్ బాధ్యత వహించి రాజీనామా చేసిన తర్వాతే చర్చలో పాల్గొంటామని స్పష్టం చేశారు. మంత్రి పదవిలో కొనసాగుతూ అదే అంశంపై సమాధానం ఇవ్వడం సరికాదన్నారు.

### స్పీకర్‌ను విడిగా కలిసిన రాహుల్, అమిత్ షా

లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ, సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్, తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు మహువా మొయిత్రా, సౌగత రాయ్ తదితరులు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలిసి చర్చించారు. ప్రభుత్వం చర్చకు సిద్ధంగా ఉందని, సభా నిబంధనల ప్రకారం చర్చకు అవకాశం కల్పిస్తామని స్పీకర్ హామీ ఇచ్చినట్లు సమాచారం. ఉభయసభలు గురువారానికి వాయిదాపడ్డాక హోం మంత్రి అమిత్ షా సైతం స్పీకర్ బిర్లాతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ రెండు భేటీల్లో చర్చించిన వివరాలు వెల్లడికాలేదు.

### పోటాపోటీగా నిరసనలు

పార్లమెంట్ ఆవరణలో గురువారం అధికార, ప్రతిపక్ష సభ్యులు పోటాపోటీగా నిరసనలు చేపట్టారు. నీట్ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని ప్రతిపక్షం ఆందోళన కొనసాగించింది. ప్రధాని నివాసం వద్ద రాహుల్‌గాంధీ తదితర నేతలు నిరసనకు దిగడాన్ని తప్పుబడుతూ ఎన్‌డీఏ ఎంపీలూ పోటీగా నిరసన చేపట్టారు. పార్లమెంట్ ప్రాంగణంలోని మకర్ ద్వార్ వద్ద ఎన్‌డీఏ ఎంపీలు ప్లకార్డులు ప్రదర్శించారు. 'యువతను రెచ్చగొట్టొద్దు. రాహుల్ గాంధీ హోష్‌లోకి రండి'అని ఎన్‌డీఏ ఎంపీ నినదించారు. 'ఇండియా'కూటమి ఎంపీలు 'ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించాలి', 'ప్రాణాలు కాపాడండి.. నీట్‌ను రద్దు చేయండి', 'బుద్ధి తెచ్చుకోండి', 'వందేమాతరం'అని రాసిన ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ ఆందోళనలో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ, ఎస్పీ చీఫ్ అఖిలేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


### ప్లకార్డు లాక్కునే యత్నం

నిరసనల సందర్భంగా కొంత ఉద్రిక్తత నెలకొంది. కాంగ్రెస్ ఎంపీ ప్రశాంత్ పడోలే చేతిలో ఉన్న ప్లకార్డును ఏక్‌నాథ్ షిండే వర్గం శివసేన ఎంపీలు లాక్కునేందుకు ప్రయతి?నంచారు. కొద్దిసేపు ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అనంతరం అధికారపక్ష సభ్యులు తమ ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రతిపక్షానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# నీట్ లీక్ విచారణకు ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు




(మొదటి పేజీ తరువాయి)



ధర్మేంద్ర ప్రధాని రాజీనామా చేయాలని ఒకపక్క ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద సీజేపీ ఉద్యమం ఉధృతం అవుతుండడం, మరోపక్క పార్లమెంట్‌లో వాయిదాల పర్వం కొనసాగడం, దేశవ్యాప్తంగా నిరసనలు హోరెత్తుతున్న తరుణంలో ప్రధాని మోదీ ప్రకటన చేయడం గమనార్హం. దేశంలో ఇటీవల నీట్ సహా వివిధ పోటీ పరీక్షల ప్రశ్నాపత్రాల పేపర్ లీకేజీ వ్యవహారాలు తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. లక్షలాది మంది విద్యార్థుల జీవితాలు, వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారడంతో దేశవ్యాప్తంగా నిరసన జ్వాలలు మిన్నంటాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల ప్రయోజనాలను పరిరక్షించేందుకు, లీకేజీ మాఫియాపై ఉక్కుపాదం మోపేందుకు సంచలనాత్మక నిర్ణయాన్ని తీసుకుంది. 'దేశ యువత సంక్షేమం, వారి భవిష్యత్తు కంటే మాకు ఏదీ ఎక్కువ కాదు. పేపర్ లీక్ కేసుల్లో నిందితులకు త్వరితగతిన, అత్యంత కఠినమైన శిక్షలు పడేలా చేయడానికి ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. ఈ మేరకు సంబంధిత శాఖలు, అధికారులకు తక్షణమే అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశాం' అని మోదీ పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో, వారి కష్టంతో ఆడుకునే ఏ ఒక్కరినీ వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు. విద్యార్థుల హక్కులు, భద్రతను కాపాడటానికి ప్రభుత్వం వరుసగా తీసుకుంటున్న నిర్ణయాలలో ఈ ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ఏర్పాటు ఒక మైలురాయి అని అభివర్ణించారు. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న పరీక్షల నిర్వహణలో పారదర్శకతను పునరుద్ధరించడమే లక్ష్యంగా కేంద్రం ముందుకుసాగుతోంది. ప్రధాని మోదీ ప్రకటనపై దేశవ్యాప్తంగా ధర్నాలు, ఆందోళనలు చేస్తున్న విద్యార్థులు, యువజన సంఘాలు, వారి తల్లిదండ్రుల నుంచి సానుకూల స్పందన వస్తోంది. 'దేశ యువత సంక్షేమం, వారి భవిష్యత్తు కంటే మాకు ఏదీ ఎక్కువ కాదు. పేపర్ లీక్ కేసుల్లో నిందితులకు త్వరితగతిన, అత్యంత కఠినమైన శిక్షలు పడేలా చేయడానికి ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. ఈ మేరకు సంబంధిత శాఖలు, అధికారులకు తక్షణమే అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశాం' అని మోదీ పేర్కొన్నారు.



## వేములవాడ శ్రీ రాజరాజేశ్వర వ్యాపారుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక.

- అధ్యక్షులుగా పిన్నింటి హన్మాండ్లు

**(పాష సయ్యద్, ప్రజాతీర్పు వేములవాడ) జులై 23:**

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర వ్యాపారుల సంఘం సర్వసభ్య సమావేశం బుధవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో 2026--2028 సంవత్సరాలకు గాను సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 2014 నుంచి వ్యాపారుల సంఘం అధ్యక్షుడిగా సేవలందిస్తున్న పిన్నింటి హన్మాండ్లు పదవీకాలం జూలై 20తో ముగియగా, అధ్యక్ష పదవికి మరో అభ్యర్థి లేకపోవడంతో సంఘ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆయనను మరోసారి అధ్యక్షుడిగా ఎన్నుకుంటూ తీర్మానం చేశారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శిగా ఎడ్ల నాగరాజు, కోశాధికారిగా దయ్యాల శ్రీనివాస్‌ను ఎన్నుకొని, మిగతా కార్యవర్గాన్ని కూడా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వ్యాపారుల సంఘం అభివృద్ధికి అందరి సహకారంతో మరింత కృషి చేస్తామని నూతన అధ్యక్షుడు పిన్నింటి హన్మాండ్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి వ్యాపారుల సంఘం గౌరవ అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, ఎల్ల పోశెట్టి ముఖ్య అతిథులుగా హాజరై నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కాసారపు లక్ష్మణ్, చేని ఎల్లపతి, బెంద్రం తిరుపతి రెడ్డి, వంగల శ్రీధర్, బొడ్ల రమేష్, మంత్రి రమేష్, గంప రాజు, గంప పవన్, కూర దేవయ్య, గంప చంద్రశేఖర్, నక్క వేణు, దంతుల సంతోష్, పెండ్యాల లక్ష్మణ్, చాడ రాజేష్, ముద్రకొల లింబాద్రి, శ్రీనివాస్, వ్యాస్ గణేష్, దొంతుల నవీన్, కమలాకర్, మాధవ్‌తో పాటు సుమారు 100 మంది వ్యాపారుల సంఘం సభ్యులు పాల్గొన్నారు. నూతన కార్యవర్గం ఎన్నిక సందర్భంగా సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాలతో ఎస్సై రమాదేవి ఆధ్వర్యంలో విస్తృత వాహన తనిఖీలు

**(జక్కుల పాల్గుణ, ప్రజా తీర్పు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా) జూలై 23**

జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు సుజాతనగర్ పోలీసులు గురువారం మండల పరిధిలో విస్తృత స్థాయిలో వాహన తనిఖీలు నిర్వహించారు. ఎస్సై రమాదేవి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ తనిఖీల్లో రహదారులపై ప్రయాణిస్తున్న ద్విచక్ర, త్రిచక్ర, నాలుగు చక్రాల వాహనాలతో పాటు ఇతర అన్ని రకాల వాహనాలను ఆపి క్షుణ్ణంగా పరిశీలించారు. వాహనాల రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, కాలుష్య ధ్రువీకరణ పత్రాలను తనిఖీ చేశారు. నెంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతున్న వాహనాలు, సరైన పత్రాలు లేని వాహనాలను గుర్తించి సీజ్ చేశారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, వాహనాలకు నిబంధనలకు అనుగుణంగా నెంబర్ ప్లేట్లు అమర్చుకోవడంతో పాటు అవసరమైన పత్రాలను వెంట ఉంచుకోవాలని పోలీసులు సూచించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఎస్సై రమాదేవి, ఏఎస్సై గణేష్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




## విద్యాశాఖకు మంత్రి కేటాయించాలి

### ఏఐఎస్ఎఫ్ జగిత్యాల జిల్లా కార్యదర్శి అక్రమ్ మాలిక్

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూలై 23.**

మద్యం శాఖకు మంత్రిని కేటాయించిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యాశాఖ కు మంత్రిని ఎందుకు నియమించలేదో రాష్ట్ర ప్రజలతో పాటు విద్యార్థులకు, మేధావులకు సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని ఏఐఎస్ఎఫ్ జగిత్యాల జిల్లా కార్యదర్శి అక్రమ్ మాలిక్ మండిపడ్డారు. పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఒకేసారి విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గురువారం చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు కలెక్టరేట్ ఎదుట ధర్నా చేబట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఏఐఎస్ఎఫ్ జగిత్యాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అక్రమ్ మాలిక్, మంద రాకేష్ లు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను గాలికి వదిలేసి వారి భవిష్యత్ జీవితాలతో చేలాగాటమడుతున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల్లో పేరుకుపోయిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా పెండింగ్‌లో ఉన్న రూ.11 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ , స్కాలర్‌షిప్ బకాయిలను విడతల వారీగా కాకుండా, మొత్తం నిధులను ఒకేసారి విడుదల చేయాలన్నారు. పెండింగులో ఉన్న బకాయిలు రాకపోవడంతో పేద, మధ్యతరగతి విద్యార్థులు చదువుల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతూ పై చదువులకు వెళ్లలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్ బకాయిలను ఒకేసారి విడుదల చేసి విద్యార్థులను ఆదుకోకపోతే, రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. విద్యార్థుల పక్షాన రాజీలేని పోరాటం చేసిన ఈ చలో కలెక్టరేట్ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు ప్రణయ్ సాయి,వినీత్, రోహిత్ గని ఘఫ్ఫార్, వాసిఫ్ సాయి ,చందు వరుణ్ కార్తీక్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థి సంఘం నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జులై 23**

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని హాజీపూర్ మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి భోజనశాల, అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తూ విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, ఈ క్రమంలో పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలతో కూడిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విధుల పట్ల సమయపాలన పాటించాలని, వర్షాకాలం దృష్ట్యా విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించే విధంగా కృషి చేయాలని తెలిపారు. మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తహసిల్దార్ పుష్పలత తో కలిసి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ నిర్వహణను పరిశీలించారు. ప్రజల నుండి సేకరించిన ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. బూత్ స్థాయి అధికారులు ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియలో జాగ్రత్త వహించాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా స్పష్టంగా వివరాలు నమోదు చేయాలని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరి వివరాలు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రక్రియ వేగవంతానికి బూత్ స్థాయి ఏజెంట్లు, వాలంటీర్లు, యువత సహకారం తీసుకోవాలని తెలిపారు. భూభారతి, సాదా బైనమా, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ తీరును పరిశీలించి పలు సూచనలు చేశారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి మండలంలోని గ్రామపంచాయతీల పనితీరు, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ నిరంతరం చేపట్టాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేసి నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వ్యక్తిగత గృహ మరుగుదొడ్ల నిర్మాణాలను త్వరగా పూర్తిచేసే వినియోగించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని, త్రాగునీటి సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జలసిరి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, ప్రతిరోజు పనుల పురోగతిని పర్యవేక్షించాలని సూచించారు. ఉద్యోగులు, సిబ్బంది విదుల పట్ల సమయపాలన పాటించాలని, గ్రామాలలో అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలులో నిర్లక్ష్యం ప్రదర్శించకుండా ప్రతి పనిని బాధ్యతాయుతంగా నిర్వహించాలని తెలిపారు. గ్రామపంచాయతీలలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలలో నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా సమన్వయంతో పని చేయాలని తెలిపారు. అనంతరం లక్షెట్టిపేట మండల కేంద్రంలోని 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అత్యవసర విభాగం, సామాజిక వార్డులు, ల్యాబ్, మందుల నిల్వలు, పారిశుద్ధ్య నిర్వహణ, ఓ.పి. రిజిస్టర్ అంశాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వర్షాకాలం అయినందున అంటువ్యాధుల నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించాలని, తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని తెలిపారు. అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, ఆసుపత్రి పరిసరాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్ తో కలిసి మున్సిపల్ పరిధిలో అమృత్ 2.0 పథకంలో భాగంగా చేపట్టిన పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి అదనపు గదులు, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. వంటశాలను పరిశీలించి వంట సిబ్బంది ఆహారం తయారీ సమయంలో శుభ్రత నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, ధాన్యమైన నిత్యావసర సరుకులను వినియోగించాలని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫార్వర్డ్ బ్లాక్ పెద్దపల్లి టౌన్ కన్వీనర్‌గా కుక్క శ్రావణ్ కుమార్

**(దుర్గం నగేష్ ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), జూలై 23**

ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఏఐఎఫ్‌బీ) పెద్దపల్లి పట్టణ కన్వీనర్‌గా కుక్క శ్రావణ్ కుమార్‌ను నియమించినట్లు పార్టీ జిల్లా కన్వీనర్ కొలిపాక శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు గురువారం నియామక ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలు, ప్రజాసేవ పట్ల శ్రావణ్ కుమార్‌కు ఉన్న అంకితభావాన్ని గుర్తించి జిల్లా కమిటీ ఈ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ మాట్లాడుతూ.. నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలు, పార్టీ సిద్ధాంతాలను పట్టణ ప్రజలకు చేరవేయడంతో పాటు అన్ని వార్డుల్లో పార్టీ కమిటీలను ఏర్పాటు చేసి యువతను పార్టీ కార్యకలాపాల్లో భాగస్వామ్యం చేయాలని నూతన కన్వీనర్‌కు సూచించింది.



స్థానిక ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహిస్తూ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని సూచించినట్లు పేర్కొంది. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కుక్క శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి అవకాశం కల్పించిన జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. పెద్దపల్లిలో పార్టీని మరింత విస్తరించేందుకు కార్యకర్తలందరినీ కలుపుకొని పనిచేస్తానని, ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంటానని చెప్పారు. బహుజన రాజ్య స్థాపన లక్ష్యంగా పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## సిరిసిల్ల సాయి బాబా గుడిలో వెంకన్న ముడుపుల బాగోతం

- భక్తుల నుండి అందినకాడికి దండుకుంటున్న స్వీపర్
- దాతల నుండి విరాళాల సేకరణ
- నిర్మాణాలు కూల్చివేతల పేరోతో విరాళాల్లో బొక్క
- విధుల సమయంలో రియల్ ఎస్టేట్ సెటిల్మెంట్ల దందా

**సిరిసిల్ల, జూలై 23 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

ప్రసిద్ధి గాంచిన సిరిసిల్ల సాయి బాబా గుడిలో భక్తుల రద్దీ సమయంలో వెంకన్నకు ముడుపులు చెల్లిస్తేనే గుడిలో దర్శనం కలుగుతుందని పలువురు భక్తులు వాపోతున్నారు. స్వీపర్ గా విధులు వెలగబేడుతున్న ఈ ఉద్యోగి విరాళాలు కూడా సేకరించి నిర్మాణాలు కూల్చివేతల పేరుతో విరాళాలలో అధిక భాగం వెనకేసుకుంటున్నట్లు సమాచారం, ఆలయంలో అక్రమార్జన చేసి సర్దాపూర్లో ఐదు ఎకరాల ఫామ్ హౌస్ కోట్ల రూపాయల విలువైన భూములు ఖరీదైన భవనాలు కొనుగోలు చేసినట్లు వినికిడి,విధులు నిర్వహించే సమయంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం సెటిల్మెంట్ల దందాలో మునిగి తెలుతున్నాడని ప్రతి రోజు విధులకు హాజరై భక్తులకు సేవాలందించాల్సిన ఉద్యోగి భక్తుల మనోభావాలకు వ్యతిరేకంగా వ్యవహారిస్తున్న వెంకటేశంపై అధికారులు శాఖ పరమైన చర్యలు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు.

## రవీంద్రసూరికి సినారె సాహితీ పురస్కారం

**కూకట్పల్లి, జులై 23 (ప్రజాతీర్పు)**



సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలం చిల్పకుంట్ల గ్రామానికి చెందిన కవి, సినీ దర్శకుడు నామాల రవీంద్రసూరికి 2026 సంవత్సరానికి గాను ప్రతిష్ఠాత్మక పద్మభూషణ్, జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత డా. సి. నారాయణరెడ్డి (సినారె) స్మారక సాహితీ పురస్కారం ప్రకటించారు. మహాకవి సినారె 95వ జయంతిని పురస్కరించుకొని సినారె కళాపీఠం, తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో ఆగస్టు 2న హైదరాబాద్‌లోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం సెమినార్ హాల్‌లో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని ప్రదానం చేయనున్నట్లు సినారె కళాపీఠం అధ్యక్షులు మల్లెకేడి రాములు వెల్లడించారు. ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారానికి తనను ఎంపిక చేసిన ఎంపిక కమిటీ సభ్యులకు, సినారె కళాపీఠం అధ్యక్షులు మల్లెకేడి రాములు కి రవీంద్రసూరి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ గౌరవాన్ని తన వ్యక్తిగత విజయంగా కాకుండా సాహిత్యానికి లభించిన గుర్తింపుగా భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.



# ఎల్ నినో పరిస్తితులు ప్రభావం వల్ల...

- నర్సరీ చట్టం పై నర్సరీదారులకు అవగాహన చేసిన వ్యవసాయ శాస్త్రవేత్తలు...
- నర్సరి దారులు ఇష్టం వచ్చినట్లు చేశారో తస్మాత్ జాగ్రత్త...
- స్వల్పకాలిక రకాలను, ఆరుతడి పంటల సాగును ప్రోత్సహించాలి...



**కురవి జులై 23:(ప్రజా తీర్పు విలేఖరి)**

కురవి మండల కేంద్రం రైతు వేదికలో జిల్లా వ్యాప్తంగా ఉన్న సమస్త నర్సరీదారులకు ఎల్ నినో పరిస్థితులు మరియు నర్సరీ చట్టం పై ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారి మరియన్న మాట్లాడుతూ... ఎల్ నినో పరిస్తితులకు అనుగుణంగా స్వల్పకాలిక రకాలను ఎంచుకుని నారును నర్సరీలలో పలు మేలైన యాజమాన్య పద్దతులు,సూచనలు,మరియు నర్సరీ నియమ నిబంధనలు పాటిస్తూ పెంచాలని,రైతుల అంగీకారం తెలిపిన రకాలను,పేరు గాంచిన రకాలను,వ్యవసాయ శాఖ ద్వారా ఆమోదం పొందిన రకాల నారును పెంచాలి.నర్సరీ చట్టం ప్రకారం నియమ నిబంధనలు పాటించాలి.ఆరు బయట (ఓపెన్ ఫీల్డ్స్ లో) నారును పెంచవద్దని,నర్సరీ లైసెన్స్ లేకుండా నర్సరీ నుండి మిరప, కూరగాయలు మొదలైన నారు అమ్మవద్దు,కొనవద్దని నర్సరీ నియమ నిబంధనలు పాటించని వారిపై నకిలీ విత్తనాలు, నారు పోసిన వారిపై పిడి యాక్ట్ పెట్టి జైలుకు పంపబడును. మరియు జరిమానా కూడా విధించబడునని వారు అన్నారు.ఈ సందర్భంగా డా.ఎ.ప్రశాంత్, ప్రధాన శాస్త్రవేత్త,ఉద్యాన పరిశోధన స్థానం (మల్యాల) ఎల్. సుహాసిని, ఉద్యాన శాస్త్రవేత్త కృషి విజ్ఞాన కేంద్రం (మల్యాల) వారు భూసార, నీటి పరీక్షలు, శాస్త్రీయ పరిశుభ్రత, కూరగాయల సాగు, పూల సాగు, నీటి ఎద్దడి, చీడ పీడలను తట్టుకునే రకాలు, షేడ్ నెట్స్, మల్చింగ్, భారతీయ ఉద్యాన పరిశోధన స్థానం వారు విడుదల చేసిన కూరగాయల రకాలు, పూల రకాలు, నిమ్మ గడ్డి సాగు వంటి పలు మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల పై సలహాలు సూచనలు ఇస్తూ పలు సందేహాలను, సూచనలను నివృత్తి చేశారు.ప్రతి రైతు పంట మార్పిడి చేసి ప్రతీ గ్రామంలో 50 ఎకరాలలో ఆయిల్ పామ్ తో పాటు అన్నీ రకాల ఉద్యాన పంటలను సాగు చేయాలని విజ్ఞప్తి.బోర్లు, బావుల క్రింద ఆయిల్ పామ్, పండ్ల తోటలు, కూరగాయలు, మునగ, పూలు, మల్బరీ, పలు రకాల ఉద్యాన పంటలు సాగు చేయాలి. ఉద్యాన శాఖ నుండి ప్లాస్టిక్ మల్చింగ్, బిందు సేద్యం, నీటి కుంటలు, కూరగాయల పందిర్లు పై పలు రాయితీలు ఇస్తుందని తెలిపారు.అభ్యుదయ రైతుల విజయ గాథలను సదరు రైతుల చే వివరించడం జరిగింది.ఎల్ నినో పరిస్థితులు దృష్ట్యా పంటల సాగు మరియు నర్సరీ మొక్కల నాణ్యత ప్రమాణాల పై కరపత్రాలను రైతుల అవగాహన కొరకు విడుదల చేయ్యడం జరిగినది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు ఎ. శ్రీనివాసరావు,డా. ఎ.ప్రశాంత్,ప్రధాన శాస్త్రవేత్త (మల్యాల), ఉద్యాన పరిశోధన స్థానం ఉద్యాన శాస్త్రవేత్త, ఎల్. సుహాసిని, కృషి విజ్ఞాన కేంద్రం(మల్యాల) ఉద్యాన అధికారులు ఆర్.శాంతి ప్రియ,ఎ. జె. శాంతి ప్రియదర్శిని,యం.స్రవంతి, కురవి మండల వ్యవసాయ అధికారి జి.నరసింహ రావు,విస్తరణ అధికారులు రాజేశ్వరి, విజయపాల్ రెడ్డి, రమేష్,నర్సరీ దారులు తదితరులు పాల్గొన్నారు.



## జ్యోతిరావు పూలే పాఠశాలలో ఫుడ్ పాయిజన్

- అధికారుల పర్యవేక్షణ లోపం
- భయాందోళనలలో విద్యార్థుల తల్లిదండ్రులు

**(వి వెంకటేష్ ప్రజా తీర్పు మంచిర్యాల స్టాక్ రిపోర్టర్) జులై 23**

మంచిర్యాల జిల్లాలో ఎక్కడో ఒకచోట సర్వసాదరణంగా మారింది బెల్లంపల్లి బాబు జ్యోతి రావు పూలే ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు ఫుడ్ పాయిజన్ కు గురవుతూనే ఉన్నారు రాత్రి భోజనాల అనంతరం 15 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ తో వాంతులు చేసుకున్నారు, చికిత్స కోసం విద్యార్థులను హుటాహుటిన బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, కొంతమంది విద్యార్థులు మెరుగు పడడంతో వారిని పాఠశాలకు తరలించారు మరి కొంతమంది విద్యార్థులు వాంతులు చేసుకున్నారు వారిని ఆసుపత్రికి తరలించారు సమాచారం తెలియడంతో బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి రమేష్ జ్యోతిరావు పూలే పాఠశాలకు వచ్చారు అస్వస్థకు గురైన విద్యార్థులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు జిల్లా వైద్యాధికారి నరేందర్ రాథోడ్ బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి విద్యార్థులతో మాట్లాడి సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని సిబ్బందికి ఆదేశాలు చేశారు.



## కేటీఆర్ ముందస్తు జన్మదిన వేడుకల్లో సేవా కార్యక్రమాలు

ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ

**(దుర్గం నగేష్ ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), జూలై 23**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ 50వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో గురువారం ముందస్తు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. టీఎస్ఎస్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి డా. చిరుమిల్ల రాకేష్ కుమార్ ఆధ్వర్యంలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా. చిరుమిల్ల రాకేష్ కుమార్ మాట్లాడుతూ, కేటీఆర్ ప్రజాసేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని పార్టీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సమాజ సేవే కేటీఆర్ జన్మదిన వేడుకల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఢిల్లీలో నీట్ విద్యార్థులపై జరిగిన పోలీసు చర్యను నిరసిస్తూ శుక్రవారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆ కార్యక్రమానికి మద్దతుగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరవుతారని, అందువల్ల జన్మదిన వేడుకలను ముందస్తుగా నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మొబిన్, మాజీ కౌన్సిలర్లు బిక్షపతి, స్వామి, ఉపసర్పంచ్ మేకల కుమార్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు కర్రె దేవేందర్ రెడ్డి, పడాల సతీష్ గౌడ్, బింగి రాజు, మేడుదుల రాజ్ కుమార్, ఉప్పు శివకుమార్, బోయిని మనోజ్, పెంచాల శ్రీకాంత్, కంచి నాగరాజ్, దాసరి సతీష్, ఇరుగురాల స్వామిదాస్, సాయి, వెంకటేష్ పాల్గొన్నారు.

## 55 అడుగుల మెయిన్ రోడ్డు విస్తరణ ఖరారు కాలేదు

**దుర్గం నగేష్ ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్, జూలై 23**

పెద్దపల్లి పట్టణంలో 55 అడుగుల మెయిన్ రోడ్డు విస్తరణ ఖరారైందంటూ ప్రచారంలో ఉన్న వార్తలు పూర్తిగా అవాస్తవమని మెయిన్ రోడ్డు భవన యజమానులు, వ్యాపారవేత్తలు స్పష్టం చేశారు. ఈ మేరకు గురువారం విడుదల చేసిన సంయుక్త పత్రికా ప్రకటనలో వారు తమ అభిప్రాయాన్ని వెల్లడించారు. ప్రతిపాదిత 55 అడుగుల రోడ్డు విస్తరణకు మెయిన్ రోడ్డు వెంట ఉన్న భవన యజమానులు, వ్యాపారవేత్తలు ఎవరూ అంగీకరించలేదని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పట్ల గౌరవంతో, సమస్యకు సామరస్యపూర్వక పరిష్కారం కోసం జరుగుతున్న చర్చల్లో మాత్రమే పాల్గొంటున్నామని పేర్కొన్నారు. ఈ అంశంపై గౌరవ హైకోర్టు చట్టబద్ధమైన విధి విధానాలు (డ్యూ ప్రాసెస్ ఆఫ్ లా) తప్పనిసరిగా పాటించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. ఆ ఉత్తర్వుల ప్రతులను మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారికి అందజేసినప్పటికీ, సంబంధిత అధికారులు వాటిని అమలు చేస్తున్నట్లు కనిపించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. న్యాయస్థాన ఉత్తర్వులను అమలు చేయడం ప్రతి ప్రభుత్వ అధికారికి రాజ్యాంగబద్ధమైన బాధ్యత అని, వాటిని ఉల్లంఘిస్తే చట్టపరమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. చట్టబద్ధమైన ప్రక్రియను అనుసరించకుండా, ఆస్తి యజమానులకు తగిన చట్టబద్ధమైన పరిహారం చెల్లించకుండా ఎలాంటి భవనాలను కూల్చివేయడం లేదా ఆస్తులను స్వాధీనం చేసుకోవడం చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. ప్రజలందరూ ఈ వ్యవహారాన్ని నిశితంగా గమనిస్తున్నారని, చట్టాన్ని గౌరవిస్తూ సమస్యకు న్యాయబద్ధమైన, సామరస్యపూర్వక పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులను భవన యజమానులు, వ్యాపారవేత్తలు కోరారు.



## నీట్ వ్యవహారంపై కాంగ్రెస్ నిరసన ర్యాలీ

**రామడుగు, జూలై 23 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

నీట్ పరీక్షను రద్దు చేసి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన పోలీసు చర్యలను ఖండిస్తూ రామడుగు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం నిరసన ర్యాలీ నిర్వహించారు. ఏఐసీసీ నాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు ఇతర కాంగ్రెస్ నాయకులు ఢిల్లీలో నిర్వహించిన శాంతియుత నిరసన సందర్భంగా విద్యార్థులపై ఢిల్లీ పోలీసులు లాఠీచార్జ్ చేయడం, టియర్ గ్యాస్ ప్రయోగించడం ప్రజాస్వామ్య విరుద్ధమని నాయకులు విమర్శించారు. చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు డాక్టర్ మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్ ఆధ్వర్యంలో రామడుగు బస్టాండ్ నుంచి ఛత్రపతి శివాజీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, విద్యార్థులకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. నీట్ పరీక్ష నిర్వహణ బాధ్యతలను రాష్ట్రాలకు అప్పగించాలని, విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడుతోందని ఆరోపించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో పాటు కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పిండి సత్యం, సర్పంచులు దావా అనంతరెడ్డి, మొయిజ్, నాయకులు ఉప్పుల అంజని ప్రసాద్, వెన్న రాజమల్లయ్య, పంజాల శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచులు గునుగొండ అశోక్, కాద శంకర్, అనుపురం పరశురాం గౌడ్, జక్కుల బాబు, కత్తి మధు, ఆత్మ కమిటీ సభ్యుడు బండారి భువన్ గౌడ్, కర్ణ శ్రీను, అజయ్, మహేష్, జవ్వాజి అజయ్, ఈశ్వర్, వెంకటేష్, రవి, మల్లేశం, స్వామి, వేణు, అంజయ్య, పోశయ్యతో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంథని సంగీత నృత్య కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం.

**మంథని, జూలై-23 (ప్రజాతీర్పు)**

మంథని పట్టణంలోని సంగీత నృత్య పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపల్ కే. శారద ప్రకటనలో పేర్కొన్నారు. నాలుగు సంవత్సరాల సర్టిఫికెట్ కోర్స్, రెండు సంవత్సరాల డిప్లమా కోర్సులతో చేరుటకు ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని కోరారు. కర్ణాటక గాత్రం, కూచిపూడి నృత్యం, పేరిణి నాట్యం, మృదంగం, వీణ, వయోలిన్ మొదలగు కోర్సులకు ఆసక్తి గల అభ్యర్థులు ఆగస్టు 20వ లోపు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పాఠశాల కార్యాలయంలో 25 రూపాయల ఫీజు చెల్లించి దరఖాస్తులు పొందవచ్చని పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం పట్టణంలోని సంగీత నృత్య కళాశాల కార్యాలయాన్ని సందర్శించాలని ఒక ప్రకటనలో కోరారు.



## మహిళా సంఘాలతో సమావేశం

- గ్రామ పరిశుభ్రత, పచ్చదనం, భూగర్భ జలాల పెంపుపై మహిళా సంఘం సభ్యులతో చర్చించిన సర్పంచ్ దాసరి రమేష్...

**నర్సంపేట్, రూరల్, ఖానాపూర్, జూలై 23 ప్రజా తీర్పు ప్రతినిధి:**

గ్రామఅభివృద్ధిలోభాగంగా ఈరోజు ఖానాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో మహిళా సంఘాలతో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ దాసరి రమేష్ మాట్లాడుతూ గ్రామంలో పరిశుభ్రత, పచ్చదనం పెంపొందించడంలో మహిళా సంఘాలు కీలక పాత్ర పోషించాలని కోరారు. గాయత్రి వివో సంఘం నెలవారి సమావేశం సందర్భంగా సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ, తమ సంఘం తరపున గ్రామంలో కనీసం రెండు వీధులను దత్తత తీసుకోవాలని సూచించారు. ఆ వీధుల్లో మొక్కలు నాటడం, చెత్త లేకుండా చూడడం, పరిశుభ్రత పాటించేలా అవగాహన కల్పించడం వంటి బాధ్యతలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా భూగర్భ జలాలు పెంచేందుకు ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వర్షపు నీటిని వృథా చేయకుండా భూమిలోకి ఇంకేలా చూడాలని, ఇది భవిష్యత్ తరాలకుఉపయోగపడుతుందని అన్నారు. "మన వీధి మన బాధ్యత" అనే నినాదంతో ప్రతి సంఘం ముందుకు వస్తే ఖానాపూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిద్దవచ్చని అన్నారు. ఈ సమావేశంలో సీసీ పద్మ, సీఏ భవాని గాయత్రి వివో సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## స్వాతంత్య్ర సమరయోధులను స్మరించుకోవాలి

- బుధరావుపేట ఆదర్శ పాఠశాలలో ఘనంగా చంద్రశేఖర్ ఆజాద్, బాలగంగాధర్ తిలక్ జయంతి


**నర్సంపేట టౌన్ జూలై 23 ప్రజా తీర్పు**

బుధరావుపేట, జూలై 23: స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, దేశభక్తి భావం నేటి విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని బుధరావుపేట తెలంగాణ ఆదర్శ పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ కాసుల రవికుమార్ అన్నారు. గురువారం పాఠశాలలో విప్లవ వీరుడు చంద్రశేఖర్ ఆజాద్ మరియు జాతీయోద్యమ ప్రముఖుడు బాలగంగాధర్ తిలక్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాసుల రవికుమార్ మాట్లాడుతూ, స్వాతంత్ర్యం కోసం తమ జీవితాలను అంకితం చేసిన మహనీయుల ఆశయాలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని, దేశభక్తి, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతలను పెంపొందించుకోవాలని సూచించారు. మహనీయుల జీవిత చరిత్రలను చదవడం ద్వారా విలువలు, నాయకత్వ లక్షణాలు అలవడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లికార్జున రావు, సయేరా తస్నీమ్, రాజేందర్, రాజేంద్ర ప్రసాద్, పద్మావతి, నర్సయ్య చారి, స్రవంతి, విఘ్నేశ్వర రావు, రాజ్ కుమార్, విష్ణువర్ధన్, వసీం, జేవియర్, శ్రీనివాస్, రాధిక, నిర్మల పాల్గొన్నారు.

## ఢిల్లీ పోలీసుల దమనకాండను ఖండిస్తున్నాం

కాంగ్రెస్ డాక్టర్ సెల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ వెంకటేశ్వర్లు

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) జూలై 23**



నీట్ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసన చేస్తున్న విద్యార్థులపై ఢిల్లీ పోలీసుల దమనకాండను తీవ్రంగా ఖండిస్తున్నట్టు కాంగ్రెస్ డాక్టర్ సెల్ జిల్లాచైర్మన్ డాక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. నీట్ అనేది దేశంలో సివిల్స్ తో సమానమైన ప్రతిష్ఠాత్మకమైన ప్రవేశ పరీక్ష గా ఆయన అభివర్ణించారు. ఒక విద్యార్థి నీట్ సాధించడం వెనుక వేల గంటల కఠోర శ్రమ, కుటుంబం ఆర్థిక, మానసిక త్యాగం ఉంటుందని పేర్కొన్నారు. అలాంటి పరీక్ష పేపర్ మళ్లీ మళ్లీ లీక్ అవ్వడం యువత భవిష్యత్తును నాశనం చేయడమే కాదు దేశ విలువలను దిగజార్చడంగా గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ అన్యాయాన్ని ప్రశ్నిస్తూ ఢిల్లీలో శాంతియుతంగా నిరసన చేస్తున్న విద్యార్థులు, తల్లిదండ్రులపై ఢిల్లీ పోలీసులు, యూనిఫాం లేని గుర్తు తెలియని వ్యక్తులు ఊహించని స్థాయిలో హింసకు పాల్పడటం అత్యంత దుర్మార్గం, ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ అని విమర్శించారు. ఈ దమన కాండను కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ మెడికల్ అండ్ హెల్త్ వింగ్ చైర్మన్ గా తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు.

## శ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో అతి ఘనంగా జరిగిన ఆషాఢ శ్రీ వారాహి మాత గుప్త నవరాత్రులు

**కుత్బుల్లాపూర్, జులై 23 (ప్రజా తీర్పు)**



నియోజకవర్గం గాజులరామారం లోని మెట్టుకాని గూడ లో శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున (శివాలయం) దేవాలయంలో శ్రీ పోచమ్మ తల్లి దేవాలయ లో ఆషాఢ శ్రీ వారాహి మాత గుప్త నవరాత్రులు ప్రధాన అర్చకులు విజయ పార్థసారథి పర్యవేక్షణలో, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా జరుగుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు మాట్లాడుతూ. వారాహి నవరాత్రులు అనేవి శక్తి ఆరాధనలో అత్యంత విశిష్టమైనవి. ఆషాఢ శుద్ధ పాడ్యమి నుండి నవమి వరకు తొమ్మిది రోజుల పాటు ఈ పండుగను జరుపుకుంటారు. లలితాదేవి సైన్యానికి సర్వ సైన్యాధ్యక్షురాలైన వారాహి అమ్మవారిని ఈ సమయంలో సూర్యాస్తమయం తర్వాత రాత్రి పూట పూజించడం వల్ల సకల జయాలు, శత్రునాశనం, అష్ట ఐశ్వర్యాలు చేకూరుతాయని భక్తుల నమ్మకం.ఈ నవరాత్రులలో ప్రతిరోజూ వారాహి అమ్మవారిని ప్రత్యేక రూపాలలో అలంకరించి, లఘు వారాహి మంత్రాలు, ఖడ్గమాల స్తోత్రాలు పఠిస్తారు. అలాగే తొమ్మిది రోజుల పాటు సాత్విక ఆహారం (ఉల్లి, వెల్లుల్లి లేకుండా) నియమాలను పాటిస్తూ పూజాదికాలు నిర్వహిస్తారు. అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు తొమ్మిది రోజులపాటు నిత్యం పూజలతో అభిషేకాలతో నిర్వహించడం జరుగుతుంది. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని కాబట్టి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి (ఆలయ కమిటీ చైర్మన్)

మేఘాలతో రెడ్డి, రాజు రెడ్డి, రంగారెడ్డి, సురేందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సునీత, శ్రీ లలితా పారాయణ సేవా భక్తమండలి మహిళలు సభ్యులు పాల్గొన్నారు.



# వికలాంగునికి చేయూత..

- మానవత్వం చాటుకున్న వెల్డర్ ...
- సిఐ కరుణాకర్ చేతుల మీదుగా నాలుగు చక్రాల బండి అందజేత..

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూలై 23.**

జగిత్యాల పట్టణంలో ఒక కాలు పూర్తిగా కోల్పోయి నడుము పడిపోయి రోడ్డు మీద దేకుతూ బిక్షం ఎత్తుకుంటూ జీవితం గడుపుతున్న వికలాంగుని చూసి ఒక సాధారణ వెల్డర్ మనసు చలించింది. వేములవాడ మండలం నాంపల్లి గ్రామానికి చెందిన నగునూరి కనకయ్య ఓ ప్రమాదంలో గాయపడి గత కొంతకాలంగా అంగవైకల్యంతో బాధపడుతున్నాడు. ఎండకు ఎండుతూ వానకు నానుతూ అతి దీనంగా బ్రతుకుతున్న వికలాంగునికి తనకు చేతనైన సహాయం చేయాలని పట్టణానికి చెందిన ఆటోమొబైల్ మెకానిక్ యూనియన్ మాజీ అధ్యక్షుడు ప్రభాకరాచారి భావించాడు. పాత బేరింగులు, ట్రాక్టర్ సీటు తదితర పరికరాలు సమకూర్చుకొని వికలాంగుని కోసం తానే స్వయంగా నాలుగు చక్రాల బండిని తయారుచేసి గురువారం టౌన్ సిఐ కరుణాకర్ చేతుల మీదుగా అతనికి అందజేశాడు. ఈ సందర్భంగా సిఐ కరుణాకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అలవర్చుకోవాలన్నారు. ఎంతోకాలంగా రోడ్డు మీద అతి దీనస్థితిలో ఉన్న కనుకయ్యను ఎంతోమంది చూసినప్పటికీ ఎవరూ కూడా అతనికి సహాయం చేయడానికి ముందుకు రాలేదన్నారు. కానీ వెల్డింగ్ పనితో జీవనం గడుపుతున్న ఒక సాధారణ వ్యక్తి అయిన ప్రభాకరాచారి అతనికి తగిన సహాయం చేయాలని భావించి నాలుగు చక్రాల బండిని స్వయంగా తయారు చేసి ఇవ్వడం అభినందనీయం అన్నారు. సేవకు డబ్బు, హోదా ప్రధానం కాదని తోటి వారి కష్టాలను చూసి స్పందించే గుణం ముఖ్యమని అన్నారు.



## రామకృష్ణ కళాశాలలో ఘనంగా గోరింటాకు వేడుకలు

**కోరుట్ల జూలై 23 (ప్రజాతీర్పు)**

ఆషాఢ మాసం సందర్భంగా స్థానిక రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాలలో గురువారం గోరింటాకు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినులు, అధ్యాపకులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని గోరింటాకు పెట్టుకున్నారు. అనంతరం ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ గాడిపెల్లి హరిప్రియ మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు ఎంతో గొప్పవని అన్నారు. గోరింటాకు పెట్టుకోవడం వెనుక ఉన్న సాంస్కృతిక, సంప్రదాయ నేపథ్యాన్ని విద్యార్థినులకు వివరించారు. ఇటువంటి సంప్రదాయ వేడుకలు విద్యార్థుల్లో మన సంస్కృతి పట్ల అవగాహనను, ఆసక్తిని పెంపొందిస్తాయని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ, ప్రిన్సిపల్ బిజ్జారపు ప్రవీణ్ కుమార్, అధ్యాపక బృందం, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## గీతన్నల చైతన్య యాత్రకు ఘన స్వాగతం పలకాలి

**కోరుట్ల జూలై 23 (ప్రజాతీర్పు)**

గీత కార్మికుల సమస్యలు, హక్కులపై అవగాహన కల్పిస్తూ నిర్వహిస్తున్న గీతన్నల చైతన్య యాత్ర ఈ నెల 14వ తేదీ సాయంత్రం కోరుట్లకు చేరుకోనుందని గౌడ సంఘాల నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా యాత్రకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షుడు సుధావేణి భూమయ్య గౌడ్, జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు యాగండ్ల రమేష్ గౌడ్, జిల్లా బీజేపీ కార్యదర్శి సుధావేణి మహేష్ గౌడ్, కోరుట్ల మండల గీత కార్మిక సంఘం అధ్యక్షుడు గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్, నాన్ లోకల్ గౌడ్స్ అధ్యక్షుడు కొండ కిషన్ గౌడ్, చంద్రశేఖర్ గౌడ్, ఎల్లా గౌడ్, దశ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గీతన్నల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం నిర్వహిస్తున్న చైతన్య యాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ నెల 14న సాయంత్రం కోరుట్లకు చేరుకోనున్న యాత్రకు గౌడ సోదరులు, గీత కార్మికులు, సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై ఘన స్వాగతం పలికి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఈ నెల 28 న జిల్లా పోలీసు విద్యుత్, కంప్యూటర్ ఆర్టికల్స్ బహిరంగ వేలం

**(కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్ )జూలై 23**



జగిత్యాల జిల్లా పోలీసు కార్యాలయానికి చెందిన వినియోగానికి పనికిరాని విద్యుత్ మరియు ఎలక్ట్రానిక్ వ్యర్థాలు కంప్యూటర్ ఆర్టికల్స్ విక్రయానికి బహిరంగ వేలం నిర్వహించబడనున్నట్లు జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్, ఐపీఎస్ తెలిపారు. ఈ బహిరంగ వేలం 28-07-2026 ఉదయం 11.00 గంటలకు జిల్లా పోలీసు కార్యాలయం, పరేడ్ గ్రౌండ్ వద్ద నిర్వహించబడుతుంది. వేలంలో పాల్గొనదలచిన ఆసక్తిగల వ్యక్తులు తమ ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతితో పాటు రూ.10,000/- డిపాజిట్ మొత్తాన్ని చెల్లించి హాజరుకావలెను. వేలం ప్రక్రియ పూర్తైన అనంతరం డిపాజిట్ మొత్తం తిరిగి చెల్లించబడుతుంది. అర్హులైన వ్యక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా కోరడమైనది. ఈ వేలంలో పాల్గొనదలచిన ఆసక్తిగల వ్యక్తులు కింద తెలిపిన అధికారిని సంప్రదించగలరు. కిరణ్ కుమార్, ఆర్.ఐ (అడ్మిన్), డి.ఏ.ఆర్, జగిత్యాల సెల్.నెం. 8712656812

# జీవన్ రెడ్డి కి వినతి పత్రం అందజేత...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూలై 23.**



జిల్లా కేంద్రంలో జీవన్ రెడ్డి గారి నివాసంలో గురువారం ఆర్టీసీ విశ్రాంతి ఉద్యోగస్తులు మాజీ మంత్రి వి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి గారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి గారు మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రధానంగా ప్రభుత్వం అమలుచే తలపెట్టిన అటువంటి యొక్క ఉచిత రవాణా సౌకర్యం ఏ విధమైన సంక్షేమ కార్యక్రమమైన అది ప్రభుత్వ ఉద్యోగస్తులు ఈ ఉచిత రవాణా సౌకర్యం సంబంధించి రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు చెందినటువంటి కార్మికులు ప్రధానంగా బాధ్యత నిర్వహిస్తున్నారని అన్నారు. అటువంటి రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు చెందినటువంటి కార్మికులు డ్రైవర్స్ కండక్టర్స్ సపోర్టింగ్ స్టాఫ్ ఎవరైనా కానీ వారు గతంలో సర్వీస్ అంతా రోడ్డు రవాణా సంస్థ బలోపేతానికి సేవలు అందించారు వారి విశ్రాంతి జీవితం పదవి విరమణ పొందిన తదుపరి వారికి లభించాల్సినటువంటి ఫంక్షన్స్ బెనిఫిట్స్ పిఆర్సి పెరుగుదల కానీ డిఏల పెరుగుదలకు కానీ ఏదైనా దానికి సంబంధించి ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం దురదృష్టకరం గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2023 కంటే పూర్వం రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రభుత్వంలో విలీనం చేయగలిగితే వారికి వేతబత్యాలు సంబంధించి కానీ పదవి విరమణ పొందిన తదుపరి లభించాల్సినటువంటి పెన్షన్ బెనిఫిట్స్ కానీ ప్రభుత్వ ఉద్యోగస్తులతో సమానంగా ఇచ్చే అవకాశం లభిస్తుందని ప్రభుత్వంలో విలీనం చేయబడే విధంగా శాసనసభలో శాసనమండలిలో బిల్లు ఆమోదం చేయబడడం గవర్నర్ గారు కూడా ఆమోదం తెలపడం జరిగింది తదుపరి శాసనసభ ఎన్నికలు రావడం అప్పాయింటెడ్ డే డిక్లరేషన్ ప్రకటింప చేయబడ లేకపోయింది ఆపాయింటెడ్ డే ప్రకటింపచేయబడినట్లయితే ఆర్టీసీ కార్మికులు కానీ విశ్రాంత కార్మికులు కానీ వారి వేతబత్యాలు పెన్షన్ బెనిఫిట్స్ పొందే అవకాశం లభిస్తుంది రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం మూడు నాలుగు మాసాల క్రితం ఆర్టీసీ ఉద్యోగస్తులు అందరూ కూడా సమ్మె బాట పట్టడం జరిగింది ప్రభుత్వం సమ్మె బాటను ఏ విధంగా నీరు గార్చాలనే తలంపు తోని త్వరలోనే అపాయింట్ డే ప్రకటింపచేస్తాం అనే విశ్వాసాన్ని కల్పించి వారి సమ్మెను విరమింప చేశారు ఈరోజు మీ యూనియన్ ఎలక్షన్స్ పెట్టాలి ఎన్నికలు పెట్టిన తర్వాతనే ఆర్టీసీ అపాయింటెడ్ డే ప్రకటింపచేస్తామని అంటున్నారు కార్మికులు యూనియన్ ఎన్నికలు తొందర లేదు అపాయింటెడ్ డే ప్రకటింప చేయబడినట్లైతే మా ఉపాధి జీతభత్యాలు మెరుగు అవుతాయి కార్మిక సోదరులు పేర్కొంటే ప్రభుత్వం ఎలక్షన్ పెడతాం అంటుంది ఇప్పటికైనా ప్రభుత్వం కన్నులు తెరవాలి సత్వరమే ఆర్టీసీ ప్రభుత్వం లో విలీనం సంబంధించి అపాయింటెడ్ డే ప్రకటింప చేయబడడానికి మీరు నిర్ణయం తీసుకోవాలి విశ్రాంత ఆర్టీసీ కార్మికులు పెన్షన్ వింటుంటే బిలో ప్రాపర్టీ లైన్ కింద పర్యటింపబడాలి విశ్రాంత ఉద్యోగస్తులలో అందరూ వయసు పైబడిన వారు ఉంటారు వారి వైద్య సేవలు ప్రధానం వారికి ఉచిత వైద్య సదుపాయం లభించదు జగిత్యాల విశ్రాంత ఆర్టీసీ కార్మికులు ఉన్నటువంటి అనుబంధం ప్రజాజీవిత ఆరంభం నుండి కూడా ఆర్టీసీ సంస్థ ఏ విధంగా బలోపేతం కావాలి ప్రజలకు సేవలు అందించాలి ముందుకుపోయినటువంటి వాడిని జగిత్యాల ప్రాంతంలో ఆర్టీసీ సేవలు ప్రజానీకానికి వినియోగంలోకి తేవడం లోపల జగిత్యాల కేంద్రంగా ఆర్టీసీ డిపో ఏర్పాటు చేసుకోవడం జరిగింది ఇన్ సర్వీస్ ఆర్టీసీ కార్మికులు కానీ విశ్రాంతి ఆర్టీసీ కార్మికులు కానీ సమస్యలు ఏమి ఉన్నా మీకు తోడు ఉండడం జరుగుతుంది ఈ అంశాలన్నీ ప్రభుత్వానికి నివేదిస్తాను 4 వ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమం చేపట్టారు అది విజయవంతం కావాలని కోరుతున్నాను నేను కూడా పాల్గొనే ప్రయత్నం చేస్తాను

## దూదేకుల కార్పోరేషన్ ఏర్పాటుకై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కు వినతి...!

**చట్టసభలో నూరు బాషా కార్పొరేషన్ ఏర్పాటుకై ప్రశ్నిస్తానని మల్లన్న హామీ.**

**జమ్మికుంట జూలై 23 ప్రజాతీర్పు**



ఇటీవల మన రాష్ట్ర ప్రభుత్వం వివిధ రకాల కుల కార్పొరేషన్లను ఏర్పాటు చేసిందని దీనిలో దూదేకుల నూర్ భాషా కుల కార్పొరేషన్ ఏర్పాటు చేయకుండా పక్కన పెట్టిందని దీనిని తక్షణమే కార్పొరేషన్ ఏర్పాటు చేసేలా ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకురావాలని దూదేకుల నూర్ భాషా జేఏసీ లీగల్ సెల్ ఇంచార్జ్ మహమ్మద్ అంకూస్ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాదులో ఎమ్మెల్సీ మల్లన్న కార్యాలయం లో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ రానున్న వర్షాకాలపు శాసనసభ సమావేశాల్లో నూర్భాష కులస్తుల కార్పొరేషన్ ఏర్పాటుపై ప్రశ్నిస్తానని ఏర్పాటు చేసేంతవరకు వదిలి పెట్టనని ఈ సందర్భంగా మల్లన్న హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో నూర్భాష జేఏసీ జాయింట్ సెక్రెటరీ రంజాన్, ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు చంద్రమౌళి పాల్గొన్నారు.

## నేడు తెలంగాణ విద్యాసంస్థల బంద్‌కు మద్దతివ్వాలి

**జవ్వాజి అజయ్**

**రామడుగు, జూలై 23 (ప్రజాతీర్పు ప్రతినిధి)**



విద్యా వ్యవస్థ నిర్వీర్యం కావడం, వరుస పేపర్ లీకేజీలకు నిరసనగా నేడు జూలై 24న తెలంగాణ వ్యాప్తంగా నిర్వహించనున్న విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని ఎన్ఎస్‌యూఐ రామడుగు మండల అధ్యక్షుడు జవ్వాజి అజయ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలో విద్యా వ్యవస్థ రోజురోజుకూ బలహీనపడుతోందని, పరీక్షల కోసం కష్టపడి సిద్ధమవుతున్న విద్యార్థుల భవిష్యత్తుతో పేపర్ లీకేజీల ద్వారా చెలగాటమాడడం ఆందోళనకరమని అన్నారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించాల్సిన పాలకులు, ప్రశ్నించిన విద్యార్థులపై ఢిల్లీలో లాఠీచార్జ్ చేయించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. విద్యారంగానికి తగిన నిధులు కేటాయించకుండా, విద్యార్థుల ప్రయోజనాలను నిర్లక్ష్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఖండించారు. విద్యార్థుల హక్కులను పరిరక్షించడం, విద్యా వ్యవస్థను కాపాడడం, వారి భవిష్యత్తును రక్షించడం లక్ష్యంగా ఎన్ఎస్‌యూఐ, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, ఏఐఎఫ్‌డీఎస్, ఏఐఎస్‌బీ, ఏఐపీఎస్‌యూ, బీజీవీఎస్ తదితర విద్యార్థి సంఘాల సంయుక్త పిలుపు మేరకు జూలై 24న తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే విద్యాసంస్థల బంద్‌కు మేధావులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు, విద్యార్థులు స్వచ్ఛందంగా మద్దతు తెలిపి విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## దేశాభివృద్ధిలో కార్మికుల పాత్ర కీలకం

**బిఎంఎస్ఆర్ యు రాష్ట్ర అధ్యక్షులు పప్పుల సురేష్**

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) జులై 23**

కార్మిక శక్తియే నిజమైన జాతీయ శక్తి అని, కార్మికులంతా అంకితభావంతో, దేశభక్తితో విధులను నిర్వర్తించాలని భారతీయ వైద్య విక్రయ ప్రతినిధుల యూనియన్ (బిఎంఎస్ఆర్.యు ) రాష్ట్ర అధ్యక్షులు పప్పుల సురేష్ పిలుపునిచ్చారు. బిఎంఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక అంబేద్కర్ నగర్ కూడలిలో బిఎంఎస్ఆర్.యు ఆధ్వర్యంలో ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు పప్పుల సురేష్ జెండా ఆవిష్కరించి, యూనియన్ సిద్ధాంతాలను కార్యకర్తలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాభివృద్ధిలో కార్మిక వర్గం పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. ఏ రంగానికి చెందిన కార్మికులైనా దేశభక్తితో పనిచేస్తేనే ఆ అభివృద్ధి ఫలాలు సమాజానికి అందుతాయన్నారు."దేశం బాగుంటే పరిశ్రమ బాగుంటుంది, పరిశ్రమ బాగుంటే కార్మికుడు బాగుంటాడు" అనే చక్రంలా ఈ వ్యవస్థ సాగుతుందని, అప్పుడే దేశం ప్రగతి పథంలో పయనిస్తుందని వివరించారు. రాజకీయాలకు అతీతంగా, ప్రత్యేక సిద్ధాంతాలతో పనిచేస్తున్న భారతీయ కార్మిక సంఘం (బిఎంఎస్) ప్రపంచంలోనే అతిపెద్ద కార్మిక సంఘంగా అవతరించిందని పేర్కొన్నారు. ఇటువంటి గొప్ప సంఘంలో కార్యకర్తలుగా కొనసాగడం ప్రతి ఒక్కరికీ గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో బిఎంఎస్ జిల్లా అధ్యక్షులు పసుల శ్రవణ్, కార్యదర్శి తొర్తి శ్రీనివాస్, బిఎంఎస్ఆర్ యు. జిల్లా నాయకులు ఆముదుర్తి రవి, క్యాతం శ్రీనివాస్ నల్ల నవీన్ గోవిందుల సతీష్ మాదాసు విక్రమ్ వెంకటరమణ సుల్తాన్ నక్క అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యార్థుల దేశవ్యాప్త నిరసనలు

నేడు విద్యార్థుల దేశవ్యాప్త నిరసనలు దేశ రాజధానిలో శాంతియుతంగా నిరసన జరుపుతున్న విద్యార్థులపై పోలీసుల అమానుష దమనకాండను నిరసిస్తూ శుక్రవారం దేశ వ్యాప్తంగా నిరసనలు చేపట్టాలని సీజేపీ పిలుపునిచ్చింది. దేశ రాజధానిలో శాంతియుతంగా నిరసన జరుపుతున్న విద్యార్థులపై పోలీసుల అమానుష దమనకాండను నిరసిస్తూ శుక్రవారం దేశ వ్యాప్తంగా నిరసనలు చేపట్టాలని సీజేపీ పిలుపునిచ్చింది. ఈ సమస్యకు చర్చల ద్వారా పరిష్కారం పొందాలని ఒక పక్క కేంద్రం ప్రయత్నాలు సాగిస్తున్నప్పటికీ ఆందోళన చేపట్టాలని సీజేపీ కోరింది. విద్యార్థులు, విద్యార్థి సంఘాలు, పౌర సంస్థలు ప్రతి జిల్లాలో శాంతియుతంగా ఆందోళనలు నిర్వహించాలని విజ్ఞప్తి చేసింది.

# చావుకు మోదీ కారణం: ఇట్లు భారత దేశ పౌరుడు అంటూ సూసైడ్ నోట్..

**(నారుకట్ల మధు రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజా తీర్పు ) జూలై 23**

ఎల్లారెడ్డిపేట మండలం రాచర్లగొల్లపల్లి గ్రామంలో గురువారం ఉదయం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పిట్లా వంశీ (25) అనే యువకుడు ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.. నా చావుకు పీఎం మోదీ కారణం: సూసైడ్ నోట్ లభ్యం.. ఘటనా స్థలంలో మృతుడు రాసినట్లుగా ఉన్న ఓ లేఖ సూసైడ్ నోట్ లభించడం స్థానికంగా సంచలనం సృష్టించింది. "నా చావుకు పీఎం మోదీ కారణం.. అంతే కానీ నా చావుకి, నా ఫ్యామిలీకి సంబంధం లేదు. దయచేసి ఎవరినీ ఇబ్బంది పెట్టొద్దు.. నా అంత్యక్రియలు ఆనవాయితీగా జరిపించండి.. ఇట్లు భారత పౌరుడు, ౧నాూచీఖ ఖ +ూఃయి" అని ఆ లేఖలో పేర్కొన్నట్లు ఉంది.. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి తండ్రి బాలయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు వెల్లడించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి, అన్ని కోణాలలోనూ విచారణ కొనసాగిస్తున్నామని తెలిపారు.



**సంచలనం సృష్టించిన సూసైడ్ నోట్..**

ఎల్లారెడ్డిపేట మండలం రాచర్లగొల్లపల్లి గ్రామంలో గురువారం ఉదయం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పిట్లా వంశీ (25) అనే యువకుడు ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు..

**నా చావుకు పీఎం మోదీ కారణం: సూసైడ్ నోట్ లభ్యం..**

ఘటనా స్థలంలో మృతుడు రాసినట్లుగా ఉన్న ఓ లేఖ సూసైడ్ నోట్ లభించడం స్థానికంగా సంచలనం సృష్టించింది. "నా చావుకు పీఎం మోదీ కారణం.. అంతే కానీ నా చావుకి, నా ఫ్యామిలీకి సంబంధం లేదు. దయచేసి ఎవరినీ ఇబ్బంది పెట్టొద్దు.. నా అంత్యక్రియలు ఆనవాయితీగా జరిపించండి.. ఇట్లు భారత పౌరుడు, ౧నాూచీఖ ఖ +ూఃయి" అని ఆ లేఖలో పేర్కొన్నట్లు ఉంది.. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి తండ్రి బాలయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు వెల్లడించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి, అన్ని కోణాలలోనూ విచారణ కొనసాగిస్తున్నామని తెలిపారు.

# బయ్యారంలో టీయూడబ్ల్యూజే(ఐజేయు) సభ్యత్వ నమోదు కార్యక్రమం

(పగడాల రామారావుప్రజా తీర్పు బయ్యారం మండల ప్రతినిధి) జూలై 23



బయ్యారం స్థానికమండల కేంద్రంలోని వి.బి.టి (ఎదీ) ఫంక్షన్ హాల్లో టీయూడబ్ల్యూజే (ఐజేయు) సభ్యత్వ నమోదు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి మండలంలో సుమారు 85 శాతం జర్నలిస్టులు తమ యూనియన్‌లో సభ్యులుగా ఉన్నారని తెలిపారు. జిల్లాలోని జర్నలిస్టులకు ఎలాంటి సమస్యలు వచ్చినా సంఘం ముందుండి సహాయం చేస్తుందని, ఆర్థికంగా వెనుకబడిన జర్నలిస్టు కుటుంబాలను ఆదుకుంటామని పేర్కొన్నారు. గతంలో కూడా అనేక కుటుంబాలకు యూనియన్ ద్వారా ఆర్థిక సాయం అందించినట్లు గుర్తుచేశారు. అక్రిడేషన్ విషయంలో కూడా యూనియన్ కీలక పాత్ర పోషించిందని చెప్పారు. ముఖ్యంగా బయ్యారం వంటి ఏజెన్సీ ప్రాంతాల్లో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే ఏజెన్సీ ప్రాంత జర్నలిస్టులు ఇంటి స్థలాల విషయంలో ప్రత్యేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, బయ్యారం, గార్ల, గంగారం, కొత్తగూడ, గూడూరు మండలాల జర్నలిస్టుల ఇంటి స్థలాల సమస్య పరిష్కారం కోసం త్వరలోనే మంత్రి సీతక్కను కలుస్తామని తెలిపారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరమ్ కనకయ్య తన నియోజకవర్గ పరిధిలోని జర్నలిస్టులకు ఇంటి స్థలాలు అందేలా చొరవ తీసుకోవాలని, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు , సంక్షేమ పథకాల అమలులో అర్హులైన జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా ఉపాధ్యక్షులు, అక్రిడేషన్ కమిటీ సభ్యులు ఉమ్మగాని మధు, జిల్లా సహాయకార్యదర్శి రావూరి ప్రశాంత్ మాట్లాడుతూ బయ్యారంలో సభ్యత్వ కార్యక్రమం నిర్వహించడం సంతోషకరమని, త్వరలోనే బయ్యారం మండల స్థాయి యూనియన్ ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమానికి ముందు గట్టు ముసలమ్మ ఆలయంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి రావూరి ప్రశాంత్, ఉపాధ్యక్షులు ఉమ్మగాని మధు లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ప్రభాకర్ రెడ్డి, గిరిబాబు, బసవ వెంకన్న, సంపత్, ప్రభా రమేష్, కత్తి రమేష్, నాగుల్ మీరా, రామకృష్ణ, జనార్ధన్, విజయ్, థామస్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## తాళ్ళగూరిజాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్ ఎస్ యు ఐ ఉచిత వైద్య శిబిరం

(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జులై 23

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం లోని తాళ్ళగూరిజాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఎన్ఎస్‌యూఐ బెల్లంపల్లి నియోజకవర్గ ఉపాధ్యక్షుడు చిలుముల సాయి కుమార్, ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది... ఈ వైద్య శిబిరానికి బెల్లంపల్లి పట్టణంలోని నియో లైఫ్ హాస్పిటల్ వైద్య బృందం సహకరించి వైద్యులు డాక్టర్ పి వినోద్ రెడ్డి,విద్యార్థులకు ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. విద్యార్థులకు ఆరోగ్య పరిరక్షణ, పరిశుభ్రత, పోషకాహారం యొక్క ప్రాముఖ్యతపై కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ఆదర్శ్ వర్ధన్ రాజు, తాళ్ళగురిజాల సర్పంచ్ వంగ రాముగౌడ్ లంబడితండ సర్పంచ్ సాగార్ల లక్ష్మణ్, ఉపసర్పంచ్ డాకూరి సురేష్ యూత్ కాంగ్రెస్ బెల్లంపల్లి నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఏల్పుల రోహిత్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లేష్, డాక్టర్ గణేష్, మాజీ ఎంపిటిసి నర్సన్న వార్డు సభ్యులు కోట్టయ్య, సురేందర్,ఎన్ ఎస్ యు ఐ కన్నెపల్లి మండల అధ్యక్షుడు ప్రణయ్, పాల్గొన్నారు.. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నియో లైఫ్ హాస్పిటల్ వైద్య బృందానికి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు, అలాగే సహకరించిన ప్రతి ఒక్కరికీ ఎన్ఎస్‌యూఐ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు...



## సీ సీ సీ అన్నపూర్ణ సొసైటీ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించిన మైసమ్మ తల్లి బోనాల జాతరలో పాల్గొన్న మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గారు

(అరికిల్ల జయ్ కుమార్, ప్రజా తీర్పు, మంచిర్యాల మండల్) జూలై 23

మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని సీసీసి రాయల్ టాకీస్ వద్ద జరిగే వార సంత వ్యాపారస్తులు అన్నపూర్ణ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ మైసమ్మ తల్లి బోనాల జాతర అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవోపేతంగా జరుపు కున్నారు. ఈ పవిత్ర మైసమ్మ తల్లి బోనాల వేడుకకు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శ్రీ దర్ని మధుకర్ ,టీ పి సీసీ సభ్యులు నూకల రమేష్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా మేయర్ జాతర నిర్వాహకులను అభినందిస్తూ, మన సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ ఇటువంటి ఆధ్యాత్మిక వేడుకలను ఘనంగా నిర్వహించడం అభినందనీయమని అన్నారు. జాతరలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తాళ్ళ సంపత్ రెడ్డి , అన్నపూర్ణ వారసంతా గౌరవ అధ్యక్షులు రాచకొండ వెంకటేశ్వర్ రావు ,స్థానిక వ్యాపారస్తులు, అన్నపూర్ణ సొసైటీ సభ్యులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఐవీ ఉన్నత పాఠశాలలో జాతీయ పతాక స్వీకరణ దినోత్సవం

( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) జూలై 23



కరీంనగర్ లయన్స్ క్లబ్, ఐవీ ఉన్నత పాఠశాలలో జాతీయ పతాక స్వీకరణ దినోత్సవాన్ని అత్యంత దేశ భక్తితో జరుపుకుంది. 23వ డివిజన్ కార్పొరేటర్ శ్రగుమ్మడి రాజ్ కుమార్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, జాతీయ పతాకం, దేశభక్తి ప్రాముఖ్యతపై విద్యార్థులలో అవగాహన కల్పించినందుకు క్లబ్‌ను అభినందించారు. ఐవీ ఉన్నత పాఠశాల ఛైర్మన్ పసుల మహేష్ సహకారంతో, కమటాల రామ్మోహన్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. విద్యార్థుల కోసం జాతీయ పతాకంపై పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. విద్యార్థులందరికీ భాగస్వామ్య ధృవపత్రాలను కూడా అందజేశారు. సేవా కార్యక్రమాలలో భాగంగా, పర్యావరణ అవగాహనను పెంపొందించడానికి క్లబ్ విద్యార్థుల కోసం కంటి పరీక్షా శిబిరాన్ని నిర్వహించారు. పాఠశాల ఆవరణలో మొక్కల పెంపకాన్ని చేపట్టి, పాఠశాల సిబ్బందికి పర్యావరణ అనుకూల వస్త్ర సంచులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షుడు మైదం శివకాంత్ బట్టు వినోద్ మేతుకు కృష్ణ చైతన్య ముక్క శరత్ కృష్ణ గుడిసె రాజేంద్ర ప్రసాద్ లయన్స్ సభ్యులు పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు హాజరయ్యారు. దేశభక్తి, పర్యావరణ పరిరక్షణ సమాజ సేవ పట్ల యువతలో స్ఫూర్తిని నింపాలన్న పిలుపుతో ఈ కార్యక్రమం ముగిసింది.



## జయముఖి కళాశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి : బానోతు శ్రవణ్ కుమార్

నర్సంపేట రూరల్, జూలై 23, ప్రజా తీర్పు ప్రతినిధి:

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వరంగల్ జిల్లా నర్సంపేటశాఖఆధ్వర్యంలో స్థానిక జయముఖీ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు బోధన తరగతులునిర్వహించకుండా మూడు నెలల నుంచి విద్యార్థుల యొక్క జీవితాలతోచెలగాటమాడుతున్న యాజమాన్యం మీద చర్య తీసుకోవాలని ఈరోజు చలో కలెక్టరేట్ కార్యక్రమం చేయడం జరిగింది. యాజమాన్యం పూర్తిగా నిర్లక్ష్యంతో విద్యార్థుల భవిష్యత్తు మీద సోయలేకుండా విద్యార్థులకు ఇంతవరకు ఎగ్జామ్స్ మరియు సిలబస్ చెప్పకుండా రోజులు గడుస్తున్న ఏమాత్రం పట్టించుకోకుండా యాజమాన్యంవ్యవహరిస్తుందని వెంటనే ఈ యొక్క జయముకి ఇంజనీరింగ్ కళాశాల మీద మరియు యాజమాన్యం మీదచర్యలుతీసుకోవాలని కలెక్టర్.కివిన్నవించుకోవడం జరిగింది ఇన్ని రోజులు గడుస్తున్నయొక్కసమస్యను కనీసం యాజమాన్యం పట్టించుకోకుండా వ్యవహరిస్తుందని వెంటనే యాజమాన్యం కళాశాల సిబ్బంది అందరు విద్యార్థులకు న్యాయం జరిగేటట్టుగా చేయాలని డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జయముకి కాలేజ్ ప్రెసిడెంట్ ప్రణయ్ నిఖిల్, ఆకాష్, లోకేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల : దేవాపూర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన బెల్లంపల్లి ఏసీపీ:

(అరికిల్ల జయ్ కుమార్, ప్రజాతీర్పు, మంచిర్యాల) జులై 23



వార్షిక తనిఖీలలో భాగంగా గురువారం రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జోన్, బెల్లంపల్లి సబ్ డివిజన్ లోని దేవాపూర్ పోలీస్ స్టేషన్‌ను ఏసీపీ కిరణ్ కుమార్ తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన, స్టేషన్‌లోని వివిధ రకాల కీలక రికార్డులు, శాంతిభద్రతల నిర్వహణకు సంబంధించిన ఫైళ్లను తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. ఫిర్యాదులు,కేసులను పెండింగ్‌లో ఉంచకుండా సకాలంలో, పరిష్కరించాలని, సీసీటీఎన్ఎస్ లో నమోదులు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సూచించారు. కోర్టులతో సమన్వయంతో పనిచేసి ఎక్కువ కేసుల్లో శిక్షలు అమలయ్యేలా కృషి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా సిబ్బందితో వ్యక్తిగతంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు రక్షణ, భద్రత కల్పించడం పోలీసుల ప్రాథమిక విధి,బాధ్యత అని పేర్కొన్నారు.సిబ్బంది విధులను నిరంతరం పర్యవేక్షిస్తూ,వారు సమర్థవంతంగా పనిచేసేలా వారి నైపుణ్యాలను పెంపొందించాలని సూచించారు. క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ప్రజలతో మమేకమై నేరాల నివారణకు కృషి చేయాలని అన్నారు. ఈ తనిఖీలో మందమర్రి సీఐ పి. రమేష్,దేవాపూర్ ఎస్ఐ గంగారం పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని పలు డివిజన్లలో మేయర్ దర్ని మదూకర్ సమీక్ష

(అరికిల్ల జయకుమార్ ప్రజా తీర్పు మంచిర్యాల మండల్) జూలై 23

మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 39 వ,డివిజన్ లో వర్షాకాలం దృశ్య తీసుకుంటున్న జాగ్రత్తల గురించి మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ శ్రీ చంద్రయ్య గారి తో కలిసి మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శ్రీ దర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య మహేష్ , మరియు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కామీషనర్ అన్వేష్, డివిజన్ లో పర్యటించి అధికారులు తగిన సూచనలు చేసారు. ఈ సందర్భంగా వర్షాకాలంలో డివిజన్ ప్రజలు చెత్త సేకరణకు సిబ్బందితో సహకరించాలని,వర్షపు నీటి ప్రవాహానికి ఎలాంటి అడ్డంకులు లేకుండా చూసుకోవాలని,నీటి నిల్వ లేకుండా చూసుకొని అంటూ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త పడాలని డివిజన్ ప్రజలకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేయర్ తో పాటు అసిస్టెంట్ కామీషనర్ రాజకుమార్ స్థానిక కార్పొరేటర్ శ్రీమతి పుదరి సునీత ప్రభాకర్, ,శానిటరీ ఇన్స్పెక్టర్ ,మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ,సిబ్బంది,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## ప్రకృతి వ్యవసాయము, ఎల్ నినో ప్రభావంపై రైతులకుఅవగాహన సదస్సు

(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) జులై 23

టేకులపల్లి: మండలం :చింతోని చిలుక గ్రామంలోని రైతులు తాము పండిస్తున్న పంటలో అర ఎకరం లేదా ఒకమడి వరకైనా ఎలాంటి రసాయన ఎరువులు కానీ పురుగుమందులు కానీ పిచికారీ చేయకుండా పశువుల పేడ, సేంద్రియ ఎరువులు, వేప, సీతాఫలం, వావిలాకు,, వెంపలీ ఆకుల కషాయాలను పిచికారీ చేసి పండించాలని రైతులకు సూచించడం జరిగినది అలాగే ఎల్ నినో ప్రభావం కారణంగా వర్షాధారిత పంటలు పండించాలని తెలిపారు ప్రత్తి లో రసం పీల్చు పురుగులకు ఇమిడాక్లిప్రిడ్ ను ఒక పాళ్ళు మందుకు,4 పాళ్ల నీటిని ఒక టబ్ లో కలుపుకొని మొక్క మొదలులో బొట్టు లా పూస్తే ఖర్చు తగ్గించుకోవచ్చు అలాగే పామ్ ఆయిల్ పంట లాభదాయకంగా ఉండడం, తక్కువ నీటిలోను ఎక్కువ వర్షపాతాన్ని తట్టుకోవడం వలన రైతులు పామ్ ఆయిల్ పంటను వేసుకోవాల్సిందిగా కోరుతున్నాముఈ కార్యక్రమం లో ఏ డి ఏ లాల్ చాంద్ ఆత్మా కమిటీ చైర్మన్ మంగీలాల్ ఏవో అన్నపూర్ణ, ఏ ఈ ఓ రెహానా మరియు రైతులు పాల్గొన్నారు

## అత్యవసర సమయంలో రక్తదానం చేసి మహిళ ప్రాణాలు కాపాడిన బీజేపీ నేత

కోరుట్ల జూలై 23 (ప్రజాతీర్పు)



మెట్‌పల్లి పట్టణం లోని ప్రైవేట్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న వర్షకొండ గ్రామానికి చెందిన మల్లు అనే మహి ళకు అత్యవసరంగా ఓ పాజిటివ్ రక్తం అవసరమైంది. దీంతో బీజేపీ పట్టణ అధ్యక్షుడు ధోనీకెల నవీన్‌ను సంప్రదించగా, ఆయన వెంటనే స్పందించి బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి, సామాజిక సేవకుడు కలికోట శ్రీకాంత్‌కు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న శ్రీకాంత్ వెంటనే బ్లడ్ బ్యాంక్‌కు వెళ్లి రక్తదానం చేసి మహిళకు ప్రాణదాతగా నిలిచారు. అత్యవసర సమయంలో స్పందించి రక్తదానం చేసిన కలికోట శ్రీకాంత్‌ను బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, బీజేపీ పట్టణ అధ్యక్షుడు ధోనీకెల నవీన్, పార్టీ కార్యవర్గ సభ్యులు, ప్రైవేట్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు డా. రవి, రక్తదాతల అనుసంధానకర్త ఉదయ్ కుమార్, పేషెంట్ బంధువులు, స్నేహితులు అభినందించారు.

# జమ్మికుంట తహసీల్దార్ కార్యాలయంలో ఆర్డీఓ సమీక్ష

- అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయాలి.
- ఎస్ఐఆర్ నమోదును వంద శాతం విజయవంతం చేస్తాం.
- మున్సిపల్ ఛైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్.

జమ్మికుంట జూలై 23 ప్రజాతీర్పు



స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆర్డీఓ ఆధ్వర్యంలో సమగ్ర ఇంటింటి సర్వే,ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ ఛైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్, మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి, తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఇంకా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అర్హుడైన ఏ ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి తప్పిపోకుండా స్థానిక కౌన్సిలర్లు, బిఎల్ఓ లు పరస్పర సమన్వయంతో క్షేత్రస్థాయిలో ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం మున్సిపల్ ఛైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ.. మున్సిపల్ కమిషనర్ సమన్వయంతో జమ్మికుంట పట్టణ పరిధిలోని 30 వార్డుల కౌన్సిలర్లు, బిఎల్ఓలతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటిస్తామని తెలిపారు. అర్హులైన ప్రతి ఓటరును గుర్తించి, జాబితాలో నమోదు చేసేలా చర్యలు తీసుకుంటూ ఎస్ఐఆర్ ప్రక్రియను వంద శాతం విజయవంతం చేసేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు, బిఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.



## సూర్యాపేటలో జాతీయ రహదారి విస్తరణ, ఫ్లై ఓవర్ నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) జూలై 23**

సూర్యాపేట జిల్లా కేంద్రంలో జాతీయ రహదారి 65 కు సంబంధించి జరుగుతున్న రోడ్డు విస్తరణ మరియు ఫ్లై ఓవర్ నిర్మాణ పనులను గురువారం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహ సంయుక్తంగా పరిశీలించారు. జాతీయ రహదారుల అథారిటీ అధికారులతో కలిసి వారు క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని నిశితంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారి విస్తరణ పనులను నిర్దేశిత గడువులోగా, అత్యంత వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులకు మరియు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన, సౌకర్యవంతమైన రవాణా వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. తదుపరి జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ.. నిర్మాణ పనులు జరుగుతున్న సమయంలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా ముందస్తు భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రయాణికుల రక్షణే ధ్యేయంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రమాదాల నివారణకు అవసరమైన చోట్ల సైన్ బోర్డులు, రక్షణ కంచెలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో జాతీయ రహదారుల అథారిటీ అధికారులు, జిల్లా యంత్రాంగం మరియు పోలీస్ శాఖకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## సింగరేణి సంస్థలో అత్యాధునిక జియో సైన్స్ లేబరేటరీని ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు

**(పానకంటి ఉపేందర్ రావు ప్రజా తీర్పు) జులై 23**

భద్రాద్రి కొత్తగూడెం :సింగరేణి సంస్థలో భూగర్భ శాస్త్ర పరిశోధనలు, ఖనిజాల విశ్లేషణను మరింత ఆధునికీకరించే లక్ష్యంతో కొత్తగూడెం కార్పొరేట్ ఏరియాలో ఏర్పాటు చేసిన అత్యాధునిక జియో సైన్స్ లేబరేటరీని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు గురువారం ప్రారంభించారు. జిల్లా పర్యటనలో భాగంగా కొత్తగూడెంకు విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లుకు జిల్లా కలెక్టర్ అంకిత్ పూల మొక్క అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి జియో సైన్స్ లేబరేటరీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రారంభోత్సవం అనంతరం లేబరేటరీలో ఏర్పాటు చేసిన అత్యాధునిక యంత్ర పరికరాలు, ఖనిజాల విశ్లేషణ, బొగ్గు నాణ్యత నిర్ధారణ, భూగర్భ శాస్త్ర పరిశోధనలకు వినియోగిస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉప ముఖ్యమంత్రి పరిశీలించారు. లేబరేటరీలో అందుబాటులో ఉన్న పరీక్షా విధానాలు, విశ్లేషణ సామర్థ్యం, పరిశోధనల ప్రాముఖ్యతపై సింగరేణి అధికారులు ఉప ముఖ్యమంత్రికి వివరించారు. ఈ జియో సైన్స్ లేబరేటరీ ద్వారా ఖనిజాల నమూనాల విశ్లేషణ, బొగ్గు నాణ్యత నిర్ధారణ, భూగర్భ శాస్త్ర పరిశోధనలు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మరింత వేగవంతంగా, కచ్చితత్వంతో నిర్వహించేందుకు అవకాశం కలుగుతుందని అధికారులు తెలిపారు. దీంతో సింగరేణి సంస్థలో శాస్త్రీయ పరిశోధనలకు మరింత ప్రోత్సాహం లభించడంతో పాటు ఆధునిక గనుల నిర్వహణకు అవసరమైన సాంకేతిక సేవలు మరింత మెరుగుపడనున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్, జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ రోహిత్ రాజు, సింగరేణి సంస్థ చైర్మన్ ఒ మేనేజింగ్ డైరెక్టర్ బుద్ధ ప్రకాశ్ జ్యోతి, ఐఏఎస్, సింగరేణి డైరెక్టర్ (పర్సనల్, అడ్మినిస్ట్రేషన్ అండ్ వెల్ఫేర్) గౌతమ్ పొట్రూ, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్,ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్, సింగరేణిఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న రాణా ప్రతాప్ రెడ్డి

**నర్సంపేట టౌన్ జూలై 23 ప్రజా తీర్పు**

భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథులుగా జాతీయ నాయకులు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి లిరాణి రుద్రమ రెడ్డి పాల్గొన్నారు... ఈ సమావేశంలో లిభారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా॥ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ..... కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలతో రైతులను అల్లాడిస్తుందని మండిపడ్డారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల వరకు రుణమాఫీ, రైతు భరోసా ?15,000, రైతు కూలీలకు ?12,000 ఇప్పటివరకు ఇవ్వలేదని విమర్శించారు. రుణమాఫీలి: అర్హులైన ప్రతి రైతుకు ఏకకాలంలో పూర్తి రుణమాఫీ చేయాలి. పెట్టుబడి సహాయం: బకాయి ఉన్న రైతు భరోసా వెంటనే విడుదల చేసి, ప్రతి రైతుకు ఎకరాకు ?15,000 ఇవ్వాలి. భూసార పరీక్షలు: ప్రతి గ్రామంలో భూసార పరీక్షలు నిర్వహించి, సాయిల్ హెల్త్ కార్డులు ఇవ్వాలి. సేంద్రియ వ్యవసాయం: ప్రధాని మోదీ పిలుపు మేరకు సేంద్రియ, ప్రకృతి వ్యవసాయంపై రైతులకు శిక్షణ ఇచ్చి, ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలి. ధాన్య సేకరణ: ధాన్య సాగును ప్రోత్సహించి, నాణ్యమైన విత్తనాలు, కొనుగోలు కేంద్రాలు పెంచాలి. వీ+చీ=జు+ూా కేంద్రం చెప్పినట్టు గ్రామీణ కూలీలకు రోజుకు ?300 పైన వేతనం ఇవ్వాలి. కూరగాయల సాగులి: రాష్ట్రంలో కూరగాయల ఉత్పత్తిని పెంచి, రైతులకు ఆదాయం, ప్రజలకు చౌకగా కూరగాయలు అందించాలని, 'కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ఉపాధి కోసం తీసుకొచ్చిన ఎదీ–+ =ూవీ + – వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ పథకంలో కూలీ వేతనాలు పెంచడంతో పాటు నిరుద్యోగ భృతిని కూడా ప్రవేశపెట్టింది. ఇది జూలై 1 నుండి అమల్లోకి వచ్చింది అని వేతనాలు పెంపు ం రెండు వారాలకు ఒకసారి చెల్లింపు వీ+చీ=జు+ూా కూలీ వేతనాలను స్థానిక పరిస్థితులు, జీవన వ్యయం ఆధారంగా పెంచారు. ఇకపై కూలీలకు రెండు వారాలకు ఒకసారి వేతనాలు చెల్లిస్తారాని

### కొత్తగా నిరుద్యోగ భృతి

ఈ కొత్త చట్టంలో కూలీలకు నిరుద్యోగ భృతి ప్రవేశపెట్టారు. పని దొరకని సందర్భంలో కూలీలకు ఆర్థిక సహాయం అందుతుందని అన్నారు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం,ూవీ కిసాన్, పంటల బీమా, జు–చీూవీ లాంటి ఎన్నో పథకాలు ఇస్తున్నా, రాష్ట్ర ప్రభుత్వం వాటిని అమలు చేయడం లేదు. డబుల్ ఇంజన్ సర్కార్ వస్తేనే రైతుల కష్టాలు తీరుతాయని స్పష్టం చేశారు...

# తెలంగాణ రాష్ట్ర డిజిపి శ్రీ సి.వి ఆనంద్ ఐపిఎస్ గారి వీడియో కాన్ఫరెన్స్.

- జిల్లా పోలీస్ కార్యాలయం నుండి హాజరైన ఎస్పి నరసింహ ఐపిఎస్ గారు.

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) జూలై 23**



సైబర్ మోసాల నివారణ పట్ల తీసుకోవాల్సిన చర్యలు, సైబర్ మోసానికి గురైన డబ్బు బాధితుల అకౌంట్ లో రీఫండ్ చేయడం ముఖ్యాంశాలు గా ఈరోజు తెలంగాణ రాష్ట్ర పోలీస్ డిజిపి శ్రీ సి.వి ఆనంద్ ఐపిఎస్ గారు రాష్ట్ర కార్యాలయం నుండి కమిషనర్లు, ఎస్పీల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించినారు. దీని ద్వారా పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. బాధితులకు త్వరగా నగదు రిఫాండ్ అయ్యేలా బ్యాంక్ అధికారులు, కోర్టు అధికారులతో సమన్వయంగా పని చేయాలి, సైబర్ మోసాలకు గురి కాకుండా ప్రజలను చైతన్య పరచాలి అన్నారు. గతంలో పోలీసు నక్సలిజం లాంటి అనేక సమస్యలను ఎదుర్కొని పని చేసినది, ప్రస్తుత సమాజంలో సైబర్ మోసాలు, డ్రగ్స్ వినియోగం, ఆహార పదార్థాల కల్తీ, రోడ్డు ప్రమాదాలు అనే సవాళ్లు ఉన్నాయి అన్నారు. వీటి నివారణకు పోలీసులు కలిసి కట్టుగా పని చేయాలని డిజిపి గారు అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి జిల్లా పోలీస్ కార్యాలయం నుండి జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ గారు హాజరయ్యారు. జిల్లాలో సైబర్ మోసాల నివారణకు, ప్రజలను చైతన్య పరచడానికి జిల్లా పోలీస్ శాఖ తీసుకుంటున్న ప్రత్యేక ప్రణాళికను ఎస్పి గారు ఈ సందర్భంగా డిజిపి గారికి వివరించారు. జిల్లా వ్యాప్తంగా సైబర్ మోసాల పట్ల అత్యంత పటిష్టమైన నిఘా ఉంచామని ఆయన తెలిపారు. జిల్లాలో సైబర్ సెక్యూరిటీ టీం పని చేస్తుంది, ప్రతి పోలీసు స్టేషన్ నందు సైబర్ వారియర్ పోలీసులు పని చేస్తున్నారు అన్నారు. అమాయక ప్రజలను మోసాలకు గురి చేసి ఆర్థిక నష్టం కలిగిస్తే ఎంతటి వారైనా సరే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా సైబర్ మోసం జరిగిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రజలను మోసాలకు గురి చేసి ఆర్థిక నష్టం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం అని ఎస్పి హెచ్చరించారు. సైబర్ మోసాల బారిన పడకుండా ఉండడానికి ప్రజలు ఖచ్చితంగా తీసుకోవాల్సిన ముఖ్యమైన జాగ్రత్తలు.

- అపరిచితులు గుర్తింపు వివరాలు, బ్యాంక్ ఖాతా వివరాలు, ఓటిపి, పిన్, సివివి నంబర్స్ చెప్పొద్దు.
- ఫోన్, మెయిల్ కు వచ్చే బ్లూ లింక్స్ అనుసరించి డబ్బులు చెల్లించవద్దు.
- తక్కువ పెట్టుబడికి ఎక్కువ డబ్బు వస్తుంది అంటే నమ్మవద్దు.
- అధికారుల, విఐపి ల ప్రొఫైల్ తో ఉండే సోషల్ మీడియా అకౌంట్స్ నుండి డబ్బు కావాలి, తక్కువ ధరకు ఫర్నిచర్, వాహనాలు ఉన్నాయి అని వచ్చే మెసేజ్ లు నమ్మవద్దు, డబ్బు కట్టవద్దు.
- బ్యాంక్ ఖాతా, సోషల్ మీడియా అకౌంటాకు విభిన్నమైన, కష్టమైన పాస్‌వర్డ్‌లను వాడాలి.
- అన్ని ముఖ్యమైన యాప్‌లకు టూ–ఫ్యాక్టర్ అథెంటికేషన్‌ను ఆన్ చేసుకోవాలి.
- మీ బ్యాంక్ పిన్ పాస్‌వర్డ్‌లను ఎవరికీ చెప్పకూడదు.
- బ్యాంకు అధికారులు అని చెప్పినా ఓటీపీ ఎవరికీ ఇవ్వకూడదు.
- ఎస్ఎంఎస్ వాట్సాప్, ఈమెయిల్‌లలో వచ్చే లక్కీ డ్రా, ఉచిత ఆఫర్ల లింకులను అనుసరించవద్దు.
- తెలియని వారు చెప్పిన యాప్‌లను (ఉదాహరణకు ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేయకూడదు.
- డబ్బులు తీసుకోవడానికి క్యూఆర్ కోడ్ స్కాన్ చేయాల్సిన అవసరం లేదు, కేవలం డబ్బులు పంపడానికే స్కాన్ చేయాలి.
- బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలో ఉండే ఉచిత పబ్లిక్ వై-ఫైలను వాడుతూ డబ్బుల లావాదేవీలు చేయకూడదు.
- ఆధార్ నంబర్, పాన్ కార్డ్, పుట్టిన తేదీ వంటి వివరాలను సోషల్ మీడియాలో పెట్టకూడదు.
- బిల్ కట్టలేదు, సిమ్ కార్డ్ బ్లాక్ అవుతుంది, పార్సిల్‌లో డ్రగ్స్ దొరికాయి, అక్రమరవాణా లో మీ ఫోన్ నంబర్ దొరికింది అంటూ వచ్చే బెదిరింపు కాల్స్‌ను నమ్మి డబ్బులు పంపకూడదు.
- ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లలో వచ్చే అతి తక్కువ ధరల ప్రకటనలను చూసి ముందే డబ్బులు చెల్లించకూడదు.

## అక్రమ వెంచర్ల వల్ల ప్రభుత్వ ఆదాయానికి గండి...

- ప్లాట్ల అమ్మకాల దందా ను నిలిపివేయాలి...
- ప్రభుత్వ భూమి ఆక్రమణ,రియల్ ఎస్టేట్ వ్యాపారుల చేతిలో గురి...
- సమగ్ర విచారణ చేసి భూమిని స్వాధీనం చేసుకోవాలని

ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మిరియాల శ్రీనివాస్ డిమాండ్...

**కురవి జులై 23 (ప్రజా తీర్పు విలేఖరి)**



కురవి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి ఎదురుగా ఉన్న ప్రభుత్వ భూమి పై వెంచర్ చేశారని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మిరియాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు.కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమంగా ఆక్రమించి వెంచర్ గా మార్చి ప్లాట్ల రూపంలో విక్రయిస్తున్నారని ఆరోపించారు.ప్రభుత్వ భూమిని రక్షించాల్సిన రెవెన్యూ, గ్రామపంచాయతీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ ఆస్తి కబ్జాకు గురౌతోందన్నారు.

### ఎమార్పిఎస్ జిల్లా నాయకులు మిర్యాల శ్రీనివాస్ ఆరోపణల ప్రకారం...

ప్రభుత్వ బంజరు భూమి చదును చేసి,ఎలాంటి అధికారిక అనుమతులు లేకుండానే అంతర్గత,నాలా పైనే అమ్మకాలను చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని వారు అన్నారు.అంతేకాకుండా ప్రభుత్వ స్థలాల అతి సమీపంలోని ప్రైవేట్ భూములతో కలిపి చూపిస్తూ ప్లాట్లు గా విక్రయిస్తున్నారని అధికారులకు తెలియపరిచారు.ఆకర్షణీయమైన ప్రకటనలతో తక్కువ ధరలకు ప్లాట్లు విక్రయిస్తున్నామని ప్రచారం చేస్తూ,అమాయక కొనుగోలుదారులను మోసం చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి అని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మిరియాల శ్రీనివాస్ అన్నారు.

### సరిహద్దులు చెరిపేసి అక్రమాలకు పాల్పడ్డరా...?

ప్రభుత్వ సర్వే నంబర్లకు సంబంధించిన భూమి ఆనవాళ్లు లేకుండా చదును చేయడంతో పాటు,సరిహద్దులను చెరిపివేసి అక్రమంగా వెంచర్ ఏర్పాటు చేసినట్లు సర్వే నెంబర్ (547) లో ఉన్న భూమిపై సర్వే చేసి ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొడుతున్న యజమానుల పై చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రభుత్వ భూమికి సర్వే నిర్వహించి రక్షణ బోర్డులు ఏర్పాటు చేయకపోవడం కూడా ఆక్రమణలకు అవకాశంగా ఉన్నట్లు గా అనుకుంటున్నారు.ప్రభుత్వ భూమిలో పనులు జరుగుతున్నా రెవెన్యూ, గ్రామపంచాయతీ అధికారులు స్పందించక పోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతుందని అన్నారు.కొందరు అధికారులు కబ్జాదారులకు పరోక్షంగా సహకరిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని మండిపడ్డారు.అక్రమ వెంచర్ పై సమగ్ర విచారణ నిర్వహించి,ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని వెంటనే స్వాధీనం చేసుకోవాలని స్థానిక ప్రజలు,ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నామని అన్నారు.అక్రమంగా ప్లాట్లు విక్రయిస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి,ప్రభుత్వ భూమికి హద్దులు నిర్ణయించి రక్షణ బోర్డులు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.అలాగే అనుమతులు లేని వెంచర్ల లో ప్లాట్లు కొనుగోలు చేసి ప్రజలు మోసపోవద్దని పౌర సమాజం హెచ్చరిస్తోందన్నారు.

## నాగులమ్మ తల్లికి మొక్కులు తీర్చుకున్న మంథని టాటా ఏస్ యూనియన్ సభ్యులు

**మంథని, జూలై-23 (ప్రజాతీర్పు)**



ఆషాఢ మాసం సందర్భంగా మంథని టాటా ఏస్ యూనియన్ సభ్యులు తాడిచర్ల శ్రీ నాగులమ్మ తల్లి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. యూనియన్ అధ్యక్షుడు, కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో యూనియన్ నాయకులు, డ్రైవర్లు, వాహన యజమానులు కలిసి అమ్మవారికి మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా కోరికలు నెరవేరాలని అమ్మవారికి కోళ్లు, మేకలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కొబ్బరికాయలు కొట్టి, కుంకుమార్చన, హారతులతో భక్తిశ్రద్ధలతో అమ్మవారిని ఆరాధించారు. వాహనదారులందరికీ ప్రమాదాల నుంచి రక్షణ కల్పించాలని, కుటుంబాల్లో సుఖశాంతులు నెలకొనాలని, వ్యాపారాలు అభివృద్ధి చెందాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని నాగులమ్మ తల్లిని వేడుకున్నారు. ఈ సందర్భంగా డ్రైవర్లు మారగొని రాజు గౌడ్, ఏగొలపు అభిరామ్ గౌడ్, హరీష్ మాట్లాడుతూ.. తాడిచర్ల నాగులమ్మ తల్లి మహిమ ఎంతో గొప్పదని, విశ్వాసంతో ప్రార్థించిన ప్రతి భక్తుడి మొక్కు నెరవేరుతుందనే నమ్మకం ఉందన్నారు. ప్రతి ఏడాది ఆషాఢ మాసంలో అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించడం ఆనవాయితీగా కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టాటా ఏస్ యూనియన్ సభ్యులు, డ్రైవర్లు, వాహన యజమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిపూర్వకంగా పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం "జై నాగులమ్మ తల్లి" నామస్మరణలతో మారుమోగగా భక్తులతో సందడిగా మారింది. అమ్మవారిపై భక్తుల విశ్వాసం, ఆధ్యాత్మిక భావన ఈ కార్యక్రమంలో ప్రతిబింబించింది.

## విలాసాగర్ గ్రామంలో ఘనంగా 'భూ భారతి' భూముల పునర్ సర్వే గ్రామ సభ

### రెవెన్యూ డివిజన్ అధికారి జల కుమారి ఆధ్వర్యంలో నిర్వహణ

**జమ్మికుంట జూలై 23 ప్రజాతీర్పు**




జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామ పరిధిలోని భూముల సమస్యల నివారణ, స్పష్టమైన హక్కుల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం చేపట్టిన 'భూ భారతి' – భూముల పునర్ సర్వే కార్యక్రమానికి సంబంధించి విలాసాగర్ గ్రామంలో ప్రత్యేక గ్రామ సభను నిర్వహించారు. భూముల కొలతలు, సరిహద్దుల నిర్ధారణ, భూ రికార్డుల ప్రక్షాళనపై అధికారులు గ్రామస్తులకు విస్తృత అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి జల కుమారి , భూమి కొలతల విభాగ సహాయ సంచాలకులు కిషన్ రావు, సర్వే విభాగ డిప్యూటీ ఇన్స్పెక్టర్, తహశీల్దార్ గడ్డం సుధాకర్ , డిప్యూటీ తహశీల్దార్ ,ఎ. శంకర్, గిర్దావర్, ఎన్. సత్యనారాయణ, సహాయ ఇంజనీర్, సహాయ వ్యవసాయ అధికారి, భాను ప్రసన్న, చందర్, రాజు, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.అలాగే స్థానిక ప్రజాప్రతినిధులైన గ్రామ సర్పంచ్ శ్రీధర్ , ఉప సర్పంచ్ ఆరేల్లి దివ్య గారు, వివిధ వార్డుల సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## బానోజీపేటపంచాయతీలో సమాచార హక్కు చట్టానికి తూట్లు

- 82 రోజులు దాటినా స్పందించనిఅధికారులు
- సమాచారంచట్టంఅధికారి జర దేకో

**నర్సంపేట రూరల్ ,జూలై 23, ప్రజా తీర్పు ప్రతినిధి:**

గ్రామ పంచాయతీ పాలనలో పారదర్శకతను పెంపొందించేందుకు ఉద్దేశించిన సమాచార హక్కు చట్టం (=ు×–2005) నర్సంపేటమండలంలోని బానోజిపేటపంచాయతీలో అపహాస్యమవుతోంది. చట్ట ప్రకారం దరఖాస్తు చేసిన 30 రోజుల్లోగా సమాచారం ఇవ్వాల్సి ఉండగా, దాదాపు 83 రోజులు గడిచినా అధికారులు ఎలాంటి సమాధానం ఇవ్వకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### రూ. ఖిఅంచనా అమౌంట్‌రి నిధుల వినియోగంపై అనుమానాలు:

?గ్రామంలో ఇటీవల చేపట్టిన స్పెషల్ ఆఫీసర్ పాలనలో చేసిన పనుల వివరాలు గ్రామానికి చేసిన ఇతర అంశాలు పై సంబంధించిన నిధుల వివరాలు, పంచాయతీ తీర్మానాల కాపీలు కోరుతూ స్థానిక నివాసి భూష బోయిన ప్రవీణ్ గత




30/04/2026న ప్రజా సమాచార అధికారి (ూ×ూ) / పంచాయతీ కార్యదర్శికి ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు సమర్పించారు.

### స్పందించని అధికారులు:

?చట్ట నిబంధనల ప్రకారం నెల రోజుల్లోగా సమాచారం అందజేయాల్సి ఉంది. కానీ దరఖాస్తు చేసుకొని 90 రోజులు పూర్తి కావస్తున్నా పంచాయతీ కార్యదర్శి గానీ, సంబంధిత అధికారులు గానీ సమాధానం ఇవ్వలేదు. దీనిపై దరఖాస్తుదారుడు పలుమార్లు కార్యాలయం చుట్టూ తిరిగినా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. నిజాలు ఎక్కడ బయటపడతాయోనన్న భయంతోనే వివరాలు దాచి పెడుతున్నారని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

### ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి

సమాచార హక్కు చట్టాన్ని బేఖాతరు చేస్తూ, ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాల్సిన అధికారులు ఇలా వ్యవహరించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా పంచాయతీ అధికారి (ఇూా) మరియు దిగువ అధికారులు స్పందించి, వెంటనే కోరిన సమాచారాన్ని ఇప్పించడమే కాకుండా, నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

# ఎల్ నీ నో పై ప్రజలను అప్రమత్తం చేయండి

- మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్ జులై 23 రవీందర్ ప్రజా తీర్పు**




ఎల్ నీ నో పై ప్రజలను అప్రమత్తం చేయాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ భాజ్ పాయి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, సంబంధిత శాఖల జిల్లా స్థాయి, డివిజన్ స్థాయి,7 మండలాల అధికారులతో మండలంలోని కిషన్ నగర్ లో గల ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ లో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎల్ నీ నో నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా జిల్లాల్లో అన్ని విభాగాల అధికారులు సమన్వయం చేసుకుని చర్యలు చేపట్టాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. వచ్చే జూన్ వరకు వర్షాలు కురిసే అవకాశం లేదని శాస్త్రవేత్తలు చెబుతున్న కారణంగా సమస్య రాకముందే ప్రతి డిపార్ట్మెంట్ వారు ప్లాన్ ఆఫ్ యాక్షన్ చేసుకుని కోఆర్డినేట్ చేసుకోవాలన్నారు. మూడు జిల్లాలకు సంబంధించిన కలెక్టర్లు ఎల్ నీ నో పరిస్థితిని సమర్థవంతంగా పర్యవేక్షించి ఈ ప్రభావం నుండి తట్టుకునేందుకు రైతులు ఆరుతడి పంటలు పండించేలా అవగాహన కల్పించాలన్నారు. వ్యవసాయ శాఖ ఎల్ నీ నో ప్రభావాలను దృష్టిలో ఉంచుకొని పండించాల్సిన పంటల గురించి కరపత్రాలను రూపొందించి రైతులకు వివరించాలన్నారు. సిద్దిపేట జిల్లా నర్మెటలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఉంది కాబట్టి రైతుల తో తక్కువ నీటితో ఆయిల్ ఫామ్ పంట వేయించాలని సూచించారు. ఒక గ్రామంలో 100 నుండి 200 ఎకరాలు ఆయిల్ ఫామ్ పంట వేయిస్తే ఆ గ్రామానికి రూ. 5 లక్షలు అందిస్తానని ప్రకటించారు. వి బి జి, ఆర్ ఏ ఎం జి పథకం ద్వారా ఇంకుడు గుంతలు తప్పక తవ్వించాలని చెప్పారు. మార్కెట్ లో కూరగాయలకు డిమాండ్ ఉన్న రీత్యా కూరగాయల సాగు పెంచేలా రైతులను ప్రోత్సహించాలన్నారు. 3 జిల్లాలో తాగునీటి సమస్య రాకుండా అందుబాటులో ఉన్న నీటి వనరులను సద్వినియోగం చేసుకొని ప్రణాళికాబద్ధంగా సరఫరా చేయాలన్నారు. గ్రౌండ్ వాటర్ లెవెల్ వివరాలను ప్రతి వారం రోజులకు ఒకసారి పర్యవేక్షించాలని సూచించారు. మండలాల వారిగా పాడి పశువులను పెంచుకోవడానికి అర్హత ఉన్న రైతుల నుండి దరఖాస్తును స్వీకరించి జాబితాను అందిస్తే అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పాడిపశువుల యూనిట్లు అందేలా చూస్తామన్నారు. వి బి జి, రాంజీ పథకం, తెలంగాణ జలసిరి పథకాల ద్వారా పామ్ పౌండ్స్ నిర్మాణం చేసి నీటి సంరక్షణ చేపట్టి భూగర్భ జలాలను పెంచుతూ రైతులకు లబ్ధి కలిగేలా పనులు చేపట్టాలన్నారు. ఇంకుడు గుంతలను చేపడుతూ ఎల్ నీ నో సమస్యను జాతీయ విపత్తుగా గుర్తుంచుకునేలా కార్యక్రమాలు చేపడతామన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఉండాలని, కేంద్ర బృందాలు వస్తే సమస్యలు వారికి క్షుణ్ణంగా వివరించాలన్నారు. ఏప్రిల్ నుండి వ్యవసాయ శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్లు వరి వేయవద్దని రైతులకు అవగాహన కల్పించినప్పటికీ కొంతమంది రైతులు వరి వేస్తున్నారని, అలా వేయడం వల్ల నష్టపోతారని తెలియజేశారు. ఈ సమీక్ష సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను అధికారులు క్షేత్రస్థాయిలో అమలు చేయాలన్నారు. అనంతరం మూడు జిల్లాల కలెక్టర్లు మాట్లాడారు. ఆరుతడి పంటలు పండించేలా రైతులను ప్రోత్సహిస్తామని, ఇప్పటికే నివేదిక సిద్ధం చేశామని అన్నారు. గ్రామ సర్పంచ్, రైతుల సమక్షంలో సమావేశాలు నిర్వహించి ప్రభుత్వ ఆదేశాలను పాటించేలా పర్యవేక్షణ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ,ఉద్యానవన, పశుసంవర్ధక, రెవెన్యూ, మున్సిపల్, గ్రామీణ అభివృద్ధి, ఇరిగేషన్, మిషన్ భగీరథ, గ్రౌండ్ వాటర్, పంచాయతీరాజ్, విద్యుత్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఇమాంపేట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) జూలై 23**



సూర్యాపేట పరిధిలోని ఇమాంపేట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ, నాణ్యమైన విద్య అందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థులు ఉన్నత ఆశయాలతో చదివి తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని కలెక్టర్ అన్నారు. తనిఖీలో భాగంగా ముందుగా కిచెన్ రూమ్, డైనింగ్ హాల్, వెజిటబుల్ రూమ్, బియ్యం మరియు ఇతర నిత్యావసర సరుకులు నిల్వ చేసే గదులను పరిశీలించారు. సరుకుల నిల్వ విధానం, పరిశుభ్రత, నిర్వహణ తీరును పరిశీలిం చి అధికారులకు పలు సూచనలు చేశారు. కూరగాయలను, సరుకులను నాణ్యత దెబ్బతినకుండా వెలుతురు తగులు విధంగా ఎత్తైన ప్రదేశంలో భద్రపరచాలని, గుడ్లను ఎక్కువ కాలం నిల్వ చేయకుండా అవసరానికి అనుగుణంగా స్టాక్ పెట్టుకోవాలని సూచించారు. వంటశాల, భోజనశాల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. అనంతరం పదవ తరగతి గది పరిశీలించిన జిల్లా కలెక్టర్, విద్యార్థులకు కొద్దిసేపు హిందీ పాఠాన్ని బోధించారు. విద్యార్థులతో మమేకమై పాఠ్యాంశాలపై అవగాహన కల్పిస్తూ, చదువుపై ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం కంప్యూటర్ ల్యాబ్, ప్లేగ్రౌండ్‌ను పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు, కంప్యూటర్ పరిజ్ఞానంలో కూడా అభివృద్ధి సాధించేలా ప్రోత్సహించాలని సూచించారు. ప్లేగ్రౌండ్‌ను విస్తరించాలని విద్యార్థులు కోరగా, కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. విద్యార్థులతో కలెక్టర్ స్వయంగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. భోజనం నాణ్యత సంతృప్తికరంగా ఉందని తెలిపారు. మెస్ కమిటీలు రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని, ప్రతిరోజు స్టాక్ వివరాలను నమోదు చేయాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం డైట్, కాస్మొటిక్ చార్జీలను పెంచిన నేపథ్యంలో ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అవసరమైన వాతావరణం కల్పించాలని, వారు క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. టాయిలెట్స్, ఫ్యాన్లు, లైట్లు, డోర్లు ఏమైనా మైనర్ రిపేర్లు ఉంటే 15 రోజులలో పూర్తి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సీహెచ్ పద్మ, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయురాలు భవాని తదితరులు పాల్గొన్నారు.

## భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం...

- నేడు భూమి రీ సర్వే పై అవగాహన కార్యక్రమం
- తహశీల్దార్ కనకయ్య

**హుస్నాబాద్ జులై 23 రవీందర్ ప్రజాతీర్పు**



చిగురుమామిడి మండలం లోని ఉల్లంపల్లి గ్రామం భూమి రి సర్వే యందు పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక అయినట్లు తహశీల్దార్ కనకయ్య తెలిపారు. శుక్ర వారం ఉల్లంపల్లి గ్రామంలో భూమి రి సర్వే పై గ్రామ సభ నిర్వహించి అధికారులు, గ్రామ ప్రజల కు , రైతు లకు అవగాహన కల్పించనున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు ఖచ్చితమైన హద్దుల నిర్ధారణ, రైతులకు మేలు చేకూర్చడం వంటివి జరగనున్నాయని,రెవెన్యూ అధికారులు కొలతలు చేసేటప్పుడు భూ యజమానులు, పక్కనే ఉన్నటువంటి రైతులు తప్పనిసరిగా ఉండాలి. సర్వే తర్వాత ఇచ్చే మ్యాపును పరిశీలించి ఏమైనా సందేహాలు ఉంటే అధికారులకు తెలపాలి. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు రైతులందరూ ఉపయోగించుకుని అధికారులకు, సహకరించాలని వారు కోరారు.

## పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్.

10 వార్డు కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్.

**నర్సంపేట టౌన్ జులై 23 ప్రజా తీర్పు**



నర్సంపేట మున్సిపల్ పరిధి 10 వార్డులో జరుగుతున్న పలు పారిశుధ్య పనులను మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్,10 వార్డు కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్, మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్, పరిశీలించడం జరిగింది, ఈ సందర్భంగా చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్, 10 వార్డు కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్ మాట్లాడుతూ...లి నేడు మున్సిపల్ అధికారులతో కలిసి వార్డుల్లో పర్యటించడం జరిగిందన్నారు, వార్డుల్లో పేరుకుపోయిన పారిశుద్ధ పనులను వేగవంతంగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందని, ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా రోడ్లు బురదమయంగా మారాయి, పూడ్చుకపోయిన కాల్వలను తీయించడం జరిగింది, ప్రజలు రాకపోకల్లో ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు తాత్కాలిక పరిష్కారంగా బురద ప్రాంతాల్లో జెసిబి ద్వారా నీటిని తొలగించి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు, సానిటరీ ఇన్స్పెక్టర్ శ్యామ్, కందిక స్వామి,వార్డ్ జవాన్ భారత్ సిబ్బంది, పాల్గొన్నారు.

# దాతల సాయాన్ని మరచిపోము

- డబ్బులు బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్
- నిరుపేద యువతికి రూ.92,150 డిపాజిట్ బాండ్ పేపర్ అందజేత
- సహాయం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు
- సామాజిక సేవకురాలు, పాత్రికేయురాలు నమిలకొండ సాకేత

**( కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) జూలై 23**



దాతల నుంచి వచ్చిన ప్రతి రూపాయి సద్వినియోగం చేసి ఒక నిరుపేద కుటుంబానికి అందజేశామని సహాయం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు సామాజిక సేవకురాలు నెమలికొండ సాకేత పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో నిరుపేద కుటుంబ సభ్యులతో సామాజిక సేవకురాలు సాకేత గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలోని వాణినగర్‌కు చెందిన నిరుపేద యువతి ఐలేని లక్ష్మి కుటుంబం 2018 సంవత్సరంలో తీవ్ర విషాదాన్ని ఎదుర్కొంది. ఆమె అక్క జోష్న అనారోగ్యంతో మృతి చెందడంతో అంత్యక్రియలు నిర్వహించడానికి కూడా కుటుంబం వద్ద డబ్బులు లేని దుస్థితి నెలకొంది అన్నారు. ఈ విషయం స్థానిక మీడియా ద్వారా వెలుగులోకి రావడంతో నేను స్పందించానని పేర్కొన్నారు. తోటి పాత్రికేయుడు మహేష్ ద్వారా పూర్తి వివరాలు తెలుసుకుని ప్రముఖ దాతలు అడ్వకేట్ మదన్‌మోహన్, ఎస్‌కేఆర్ కన్స్ట్రక్షన్స్ ఇంజనీర్ శేఖర్ , కొందరు పాత్రికేయులు తదితరుల సహకారంతో అనేక మంది దాతలను సమీకరించి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాను అన్నారు. అయితే, దాతలు అందించిన మొత్తాన్ని తక్షణ అవసరాలకు పూర్తిగా ఖర్చు చేయకుండా, భవిష్యత్తులో చిన్నారి లక్ష్మికి ఉపయోగపడేలా ఆలోచించి, అప్పట్లో మైనర్‌గా ఉన్న ఆమె పేరుపై రూ.49,000లను ఫిక్స్ డిపాజిట్ చేశాము అన్నారు ఎనిమిదేళ్లపాటు ఆ డిపాజిట్‌ను భద్రంగా కొనసాగించగా, 2026లో బాండ్ మెచ్యూరిటీతో ఆ మొత్తం రూ.92,150లకు చేరింది అన్నారు. ప్రస్తుతం లక్ష్మి మేజర్ కావడంతో, ఆమె భవిష్యత్తు ముఖ్యంగా వివాహ అవసరాలను దృష్టిలో ఉంచుకొని మీడియా , తల్లి ఐలేని రాజశ్రీ, ప్రభు సమక్షంలో ఫిక్స్ డిపాజిట్ బాండ్‌ను ఐలేని లక్ష్మికి అందజేశాము అన్నారు.దాతలు నమ్మకంతో అందించిన ఒక్క రూపాయి కూడా వృథా కాకుండా ఎనిమిదేళ్లపాటు భద్రపరిచి, సరైన సమయంలో లబ్ధిదారురాలికి అందించడం తన బాధ్యతగా భావించానని తెలిపారు. సమాజంలో మానవత్వం ఇంకా సజీవంగానే ఉందని, దాతల సహకారం వల్లే ఇది సాధ్యమైందన్నారు. ఈ సేవా కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లిన మీడియా ప్రతినిధులకు, సహకరించిన దాతలకు, కార్యక్రమానికి హాజరైన మీడియా మిత్రులకు ఆమె హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత మందికి స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు.



## పెండింగ్ పనులపై కాంగ్రెస్ కక్ష సాధింపు

బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి మల్లికార్జున్ రెడ్డి

**హుస్నాబాద్ జులై 23 రవీందర్ ప్రజా తీర్పు**

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన పెండింగ్ పనులు పూర్తి చేయకుండా కక్ష సాధింపు చర్యలు చేస్తున్నదని బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి మల్లికార్జున్ రెడ్డి అన్నారు. గురువారం పాత ఎమ్మార్వో కార్యాలయ స్థలంలో చేపడుతున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను బీఆర్ఎస్ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 2022 ఫిబ్రవరి లో మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్, మాజీ మంత్రి హరీష్ రావు లు ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ భవనం కు రూ. 2 కోట్ల 70 లక్షలు మంజూరు చేసి పనుల కోసం శంకుస్థాపన చేసిన విషయాన్ని గుర్తు చేశారు.4 సంవత్సరాలు గడుస్తున్నా కూడా పెండింగ్ లో ఉన్న భవనాన్ని పూర్తి చేయకపోవడం వెనక ఉన్న ఆంతర్యం ఏమిటో మంత్రి చెప్పాలన్నారు. ప్రజా ప్రభుత్వం అని మాటల్లో చెప్పడం తప్ప చేతల్లో చూపించడం లేదన్నారు. ప్రజల కోసం చేపట్టిన అభివృద్ధి పనులు ఎందుకు పూర్తి చేయడం లేదని ప్రశ్నించారు? ఈ ప్రదేశంలో చేపలు అమ్ముకునే వ్యాపారులకు కనీస సౌకర్యాలు మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేయడం లేదన్నారు. ఇప్పటికైనా మంత్రి పొన్నం ప్రభాకర్ పట్టించుకోని పెండింగ్ లో ఉన్న భవనాన్ని పూర్తి చేయాలన్నారు. ఇందులో నాయకులు చిత్తారి శ్రీనివాస్, యాస శ్రీనివాస్, మేకల వికాస్ యాదవ్, ఐలేని గాల్ రెడ్డి, వ్యాపారులు ముద్రవేణి సుగుణ, చొప్పరి వెంకటయ్య తదితరులు ఉన్నారు.

## రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల అరెస్టుపై కాంగ్రెస్ నిరసన

**( శరత్ రావు బ్యూరో , ప్రజా తీర్పు, కరీంనగర్ ) జులై 23**



న్యూఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేతలు, లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ, మానకొండూర్ నియోజకవర్గం తిమ్మపూర్ మండలంలోని అల్గునూర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నేడు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కరీంనగర్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థను హననం చేస్తూ, తనను వ్యతిరేకించే నాయకులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు ఎల్లప్పుడూ సామాన్య ప్రజల గొంతుకగా నిలిచి, నిర్భయంగా ప్రజా సమస్యలను లేవనెత్తుతున్నారని, అందుకే వారిపై కేంద్ర ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. ఇలాంటి అణచివేత చర్యలతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ఏమాత్రం వెనక్కి తగ్గబోరని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం మరింత బలంగా పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ నిరంకుశ వైఖరిని విరమించుకోవాలని, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలపై మోపిన కేసులను ఉపసంహరించుకోవాలని సత్తు మల్లేష్ డిమాండ్ చేశారు. తిమ్మపూర్ మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఈ నిరసనలో పాల్గొన్నారు.

## కరీంనగర్ కమిషనరేట్‌ను సందర్శించిన జోన్-3 డిఐజి సన్‌ప్రీత్ సింగ్

- భగత్ నగర్ డెకాయిటీ ఘటనపై ఆరా;
- నిందితులను కఠినంగా శిక్షించాలని ఆదేశం
- సైబర్ నేరాలపై డిజిపి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న డిఐజి, సీపీ

**( శరత్ రావు బ్యూరో కరీంనగర్, ప్రజా తీర్పు ) జూలై 23**



మల్టీ జోన్-2 (జోన్-3) డిఐజి సన్‌ప్రీత్ సింగ్, ఐపిఎస్ గురువారం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనరేట్‌కు విచ్చేసిన డిఐజికి కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఐపిఎస్ పుష్పగుచ్ఛం అందించి సాదర స్వాగతం పలికారు. సందర్శనలో భాగంగా, ఇటీవల కరీంనగర్‌లోని భగత్ నగర్‌లో మంగళవారం రాత్రి ఒక ఇంటిలో జరిగిన డెకాయిటీ (దోపిడీ) ఘటనపై డిఐజి తీవ్రంగా స్పందించారు. ఈ కేసు పురోగతికి సంబంధించి సీపీ గౌష్ ఆలంను అడిగి వివరాలు తెలుసుకున్నారు. దోపిడీకి పాల్పడిన నిందితులను ఎంతటి వారైనా వదలకుండా, త్వరలోనే పట్టుకోవాలని అధికారులను ఆదేశించారు. నిందితులను తక్షణమే కోర్టులో ప్రవేశపెట్టి, వారికి చట్టప్రకారం కఠిన శిక్ష పడేలా బలమైన ఆధారాలతో కేసు నమోదు చేయాలని స్పష్టం చేశారు. అనంతరం, తెలంగాణ రాష్ట్ర డీజీపీ సైబర్ నేరాల నియంత్రణ మరియు నివారణపై నిర్వహించిన ఉన్నత స్థాయి వీడియో కాన్ఫరెన్స్‌లో సీపీ గౌష్ ఆలంతో కలిసి డిఐజి సన్‌ప్రీత్ సింగ్ కమిషనరేట్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాలులో పాల్గొన్నారు. సైబర్ నేరగాళ్లపై ఉక్కుపాదం మోపాలని, బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా చర్చించారు. వీడియో కాన్ఫరెన్స్ ముగిసిన అనంతరం, డిఐజి తన కార్యాలయానికి చేరుకుని వివిధ సెక్షన్లలో పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను, కేసుల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించారు. పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిఐజి కార్యాలయ సూపరింటెండెంట్ కౌసల్య, సీసీ వేణులతో పాటు ఇతర పోలీస్ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020